

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 233 | మంగళవారం 19 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




# ఐకానిక్‌గా రాజధాని నిర్మాణాలు

ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తిచేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలని సీఆర్డీయే అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.దీనికోసం రాజధాని పనులను యుద్ధప్రాతిపదిక చేపట్టాలని, ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచాలని సూచించారు.అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన 51 సీఆర్డీఏ సమావేశం జరిగింది.దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళిక పరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని, అందువల్ల ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్‌గా ఉండాలని ఈ సందరరేగా సీఎం దిశానిర్దేశం చేశారు. "ప్రతి ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్థిక కార్యకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలి .ఎస్పీవీ ద్వారా చేపట్టే స్పోర్ట్స్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలి. రివర్ ఫ్రంట్,రోప్‌వే , ఇన్నర్ రింగ్ రోడ్డులను

యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టండి

మరే ప్రాంతానికీ ఇన్ని భౌగోళిక అనుకూలతలు లేవు.. కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యం

త్వరలో అమరావతికి బయో ఇంజనీరింగ్ వర్సిటీ.. సీఆర్డీఏ అథారిటీ భేటీలో చంద్రబాబు వెల్లడి

904 కోట్లతో రాజధాని గ్రామాలకు వసతులు.. అమరావతిలో కీలక ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు

మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ కోసం భూసమీకరణ.. మొత్తం 9 ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదం

పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి

2లో

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

కేంద్ర మంత్రులకు లోకేశ్ అభ్యర్థన

నిర్మల, నడ్డా, గడ్కరీ, పురీ, సానోవాల్, జైశంకర్, వైష్?వ్, పీయూష్‌లతో భేటీ

యూరియా కొరత తీర్చండి.. కానూరు-బందరు రోడ్డు విస్తరించండి

డేటా సిటీ స్థాపనకు చేయూతనివ్వండి..

బీపీసీఎల్ రిఫైనరీకి సహకరించండి

దుగరాజపట్నం పోర్టు అభివృద్ధి చేయండి..

విదేశాల్లోని 35 లక్షల మంది ప్రవాసాంధ్రుల సంక్షేమానికి బీమా స్కీంలు విస్తరించండి

ప్లాస్టిక్ పార్క్‌కు సహకరించండి.. విశాఖలో నైపర్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయండి..

క్వాంటమ్ వ్యాలీకి రూ.1,000 కోట్లివ్వండి

టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మరో 300 కోట్లు..

కేంద్ర మంత్రులకు వినతులు

ఎల్లుండికల్లా 29 వేల టన్నుల యూరియా అందిస్తామని నడ్డా హామీ

2లో



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రులకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డా.. ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ.. విదేశాంగ మంత్రి జైశంకర్.. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ.. షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సొనోవాల్.. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో వరుస భేటీలు నిర్వహించారు. కేంద్రం నుంచి అందాల్సిన సహకారం, అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వ బృందం సింగపూర్‌లో పర్యటించిందని, వివిధ రంగాల్లో రాష్ట్రాభివృద్ధికి ఆ దేశ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి వివరించారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, రాజధాని అమరావతి పనులు మళ్లీ పట్టాలెక్కాయని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తొలిసారిగా పార్లమెంటు ప్రాంగణంలోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. ఆయన్ను పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ, జనసేన ఎంపీలు ఘనంగా సత్కరించారు. అలాగే నిర్మలా సీతారామన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ఉదారంగా ఆర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కూడా లోకేశ్ కలిశారు. రాష్ట్రంలో జీడి, మామిడి, మిర్చి బోర్డులు ఏర్పాటుచేయాలని కోరారు.

# రథయాత్రలో విషాదం



కృష్ణాష్టమి సందర్భంగా చేపట్టిన యాత్రలో ఇనుప రథానికి తగిలిన కరెంటు వైరు

ఐదుగురి మృతి.. నలుగురికి గాయాలు

2లో

హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఘటన

క్షతగాత్రుల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గన్‌మన్

మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ.. 5 లక్షల చొప్పున పరిహారం

బాధ్యులపై చర్యలుంటాయని హెచ్చరిక

విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యంతోనే ఘోరం

మృతుల కుటుంబసభ్యులు, స్థానికుల నిరసన

దురెటనపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి



# అడవిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా

'వల'పన్ని.. డ్రోన్ల సాయంతో పట్టుకున్న పోలీసులు

మారణాయుధాలు, బంగారం, నగదు స్వాధీనం

2లో

అత్యాచారాలు, దోపిడీలు, హత్య కేసుల్లో నిందితులు

నిందితులంతా నంద్యాల జిల్లాకు చెందినవారే

శ్రీసత్యసాయి జిల్లా అటవీ ప్రాంతంలో ఆర్నెల్లుగా ఆవాసం

శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం చెక్కవారిపల్లి సమీప అటవీ ప్రాంతంలో ఆవాసముంటున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇందుకోసం 'వల'పన్ని.. డ్రోన్లు సైతం ఉపయోగించి పట్టుకున్నారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి

ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్

- బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి

నేపథ్యంలో జగన్ నిర్ణయంపై ఉత్కంఠ

2లో



## దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి: జగన్ కు దేవినేని ఉమా సవాల్

అమరావతి వచ్చి అభివృద్ధి చూడాలంటూ జగన్‌కు ఉమ సవాల్

కుంభకోణాల వారి కోసం జైలు యాత్రలు మానాలని హితవు

అమరావతి మునగలేదని నిరూపిస్తామన్న దేవినేని

ఉచిత బస్సు పథకంపై ఈర్ష్యతోనే జగన్ విమర్శలు అని ఆరోపణ

రాజధానిపై వైసీపీది దుష్ప్రచారం అంటూ తీవ్ర విమర్శలు

2లో



# ఐకానిక్‌గా రాజధాని నిర్మాణాలు

అనుసంధానించాలి.త్వరలోనే ప్రతిష్ఠాత్మక బయో ఇంజనీరింగ్ యూనివర్సిటీ అమరావతికి రానుంది." అని చంద్రబాబు తెలిపారు.ఆ వివరాలు మంత్రి పి. నారాయణ మీడియాకు తెలిపారు.

**తొమ్మిది ప్రతిపాదనలకు ఓకే..** రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయతీల్లో డ్రయిన్లు, నీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కోసం రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమో దం తెలిపింది.ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్‌ఫ్రా అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద ఈ పనులు చేపట్టనున్నారు.9 ప్రతిపాదనలకు అథారిటీ ఆమో దం తెలిపారు.అమరావతిని అనుసంధానిస్తూ క ృష్ణానదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అదుతేమైన డిజైన్ ఎంపిక చేయాలని సీఎం ఆదేశించారు.సంప్రదాయ కూచిపూడి న ృత్య భంగిమ సహా వేర్వేరు డిజైన్లను పరిశీలించాలని సూచించారు.రాజధానిలో చేపట్టే వివిధ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ) ఏర్పాటు కు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదం తెలియజేసిం ది.రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పో ర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ , రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీని ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78.01 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూ సమీకరణ చేయాలన్న ప్రతిపాదనను అథారిటీ ఆమోదించింది.గోల్డ్ క్లస్టర్ వల్ల రూ. 5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని అథారిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.ల్యాండ్‌పూలింగ్‌లో పట్టాభూములతోపా టు అసైన్డ్‌భూములను కూడా సేకరించారు.అయితే, సర్టిఫికెట్లలో అసైన్డ్ భూమి అని ప్రస్తావన చేయొద్దంటూ భూదాతలు చేస్తున్న విజ్ఞప్తికి సీఎం చంద్రబాబు సానుకూలగా స్పందించారు.యాజమాన్య ధ్రువీకరణ సర్టిఫికెట్‌లో ఆ పదాన్ని తొలగించాలన్న సూచనకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.రాజధానిలో సీవరేజ్ వాటర్ ట్రీట్‌మెం ట్ ప్లాంట్‌ను రూ.411 కోట్లు, వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ.376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు అదన పు భూ కేటాయింపులు చేసేందుకు సమ్మతించింది..ఈ నెల 21న జరిగే క్యాబినెట్‌లో పెట్టి ఆమోదం తెలపనున్నారు.

**అమరావ తి మునకపై వైసీపీ దుష్ప్రచారం, మార్చి 31కి 4 వేల గ ృహాలు పూర్తి : నారాయణ**

2026, మార్చి 31 కల్లా దాదాపు 4 వేల గ ృహాలను పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తామని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు.అమరావతి మునిగిపోతోందని దుష్ప్రచారం చేసేవారు,ఇక్కడకు వచ్చి ఎక్కడ మునిగిందో చూపించాలని సవాల్ చేశారు. "రాజధాని పనుల్లో భాగంగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ సమయంలో వచ్చిన మట్టిని కాలువలో వేయడంతో నీరు నిలిచింది. దానిని గుర్తించి వెంటనే సీఆర్‌డీఏ అధికారులు క్లియర్ చేశారు.ఎక్కడ ఇళ్లు కట్టుకోవాలన్నా గుంతలు తవ్వుతా రు. వర్షం వస్తే ఆ గుంతల్లోకి నీళ్లు రావా?.అలాగే, ఐకానిక్ టవర్స్ నిర్మాణం కోసం చుట్టూ గుంతలు తవ్వాం.అక్కడ వాన వస్తే నీళ్లు నిలవకుండా ఎలా ఉంటాయి?.వాస్తవం ఇది కాగా, ఐకానిక్ టవర్లలోకి నీరు వచ్చాయంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు." అని మంత్రి మండిపడ్డారు. "అమరావతి క్యాపిటల్ సిటీ డి జైన్ చేసినప్పుడు సీడ్ క్యాపిటల్‌కు కుడి, ఎడమ పక్కల రెండు బ్రిడ్జిలు నిర్మించాలనుకున్నాం.దానిలో భాగంగా వైకుంఠపురం వద్ద ఐకానిక్ బ్రిడ్జి వ స్తుంది."అని నారాయణ వివరించారు. అమరావతిలో ఏడీసీ, సీఆర్‌డీఏలు పనులు చేస్తున్నాయని మంత్రి తెలిపారు.

రాజధానికి అదనపు భూసమీకరణ విషయంలో మంత్రివర్గ ఉప సంఘంలో చర్చించి త్వరలోనే క్యాబినెట్‌కు తీసుకువస్తామన్నారు.కరకట్ట రోడ్డుపై 2 వైపులా రివర్టింగ్ వాల్ కట్టాలా లేదా అనే దానిపై నిర?యం తీసుకోవాల్సి ఉందని తెలిపారు.సీడ్ యాక్సిస్ రోడ్డు ను అనుసంధాస్తూ వై ఆకారంలో మరో రోడ్డును మంగళగిరి వైపు కలుపుతామని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పనులు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని తె లిపారు.

# రాష్ట్రాభివ ృద్ధికి సహకరించండి

ముమ్మరంగా సాగు పనులు.. ఖరీఫ్‌లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, యూరియా కొరత ఉందని, వెంటనే కేటాయించాలని నడ్డాను లోకేశ్ విజ్ఞప్తి చేశారు. నడ్డా సానుకూలంగా స్పందించారు. బుధవారం (21వ తేదీ) నాటికి 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక పరిశ్రమల అభివ ృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకరించాలని లోకేశ్ కోరారు. విశాఖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని, ఇందుకు వందెకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు.

**వలస వెళ్లే కార్మికుల సంక్షేమానికి బీమా..** విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డేటా సిటీ ఏర్పాటుకు సహకరించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను లోకేశ్ కోరారు. 'సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవం కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించండి. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. వలస కార్మికులకు ఓవర్సీస్ శిక్షణ, మైగ్రేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్‌ట్రాక్ అనుమతులు, నిధులు ఇవ్వండి. యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి డేటా షేరింగ్‌కు సహకరించండి' అని కోరారు.

**జలరవాణాకు సహకరించండి..** మారిటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివ ృద్ధి, జల రవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కేంద్ర మంత్రి సోనోవాల్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్ర విభజన చట్టం కింద హామీ ఇచ్చిన దుగరాజపట్నం ఓడరేవు నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. అక్కడ ప్రధాన ఓడరేవుతోపాటు 2వేల ఎకరాల్లో రూ.3,500 కోట్ల పెట్టుబడితో నౌకా నిర్మాణం, మరమ్మతుల కేంద్రం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పోర్టు అనుబంధ రంగాల్లో రూ.26 వేల కోట్ల పెట్టుబడులతో ఐదు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 30 వేల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని వివరించారు. సాగర్‌మాలలో రాష్ట్రంలో రూ.1.14 లక్షల కోట్ల విలువైన 110 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడ యాంకరేజ్ పోర్టుల్లో వారూలు, స్లిప్‌వేల అప్‌గ్రేడ్, జీవవైవిధ్యం కోసం రూ.200 కోట్లు మంజూరు చేయాలని కోరారు. గోదావరి-క ృష్ణా? నదులపై కొత్త జలరవాణా మార్గాలు, కార్గో టెర్మినల్స్, ఫ్లోటింగ్ జెట్టీల అభివ ృద్ధికి రూ.127.5 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**క్వాంటమ్ వ్యాలీకి ఆర్థిక సాయం..** అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్వాంటమ్ ఆవిష్కరణల్లో ముందున్న ఆంధ్రప్రదేశ్‌కు సహకారం అందించాలని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను లోకేశ్ కోరారు. రాష్ట్రానికి ఇటీవల సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు క ృతజ్ఞతలు తెలిపారు. మొట్టమొదటి జాతీయస్థాయి క్వాంటమ్ క్లస్టర్‌గా అమరావతి క్వాంటమ్ వ్యాలీ పార్కుకు, రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌కు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. క్వాంటమ్ వ్యాలీకి రూ.1,000 కోట్లు, రతన్ టాటా హబ్‌కు రూ.300 కోట్లు సాయం అందించాలని కోరారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ర్యాపిడ్ టెక్ ఇంక్యుబేషన్, క్వాంటమ్, బయోటెక్, గ్రీన్ టెక్నాలజీ రంగాల్లో ఎమ్ఎస్ఎంఈల ప్రోత్సాహానికి కేంద్ర మంత్రి అంగీకరించారు.

**సత్వరమే రిఫైనరీ కార్యకలాపాలు** రాష్ట్రంలో బీపీసీఎల్ సంస్థ నిర్మించే రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ త్వరితగతిన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సహకరించాలని పెట్రోలియం మంత్రి పురీని లోకేశ్ కోరారు. ఈ ఏడాది చివరికి బీపీసీఎల్ రిఫైనరీని ప్రారంభించేందుకు రాష్ట్రప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్నామని, కేంద్రం తన వంతుగా ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు తోడ్పాటునివ్వాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో దీపం-2 పథకం కింద బీపీఎల్ కుటుంబాలకు ప్రతిఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను అందజేస్తున్నామని, దీనిని ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై)తో అనుసంధానం చేయాలని కోరారు.

**రాధాక ృష?న్ క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు: లోకేశ్**

ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాక ృష?న్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఢిల్లీలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్థ సేవలు అందించడానికి ఆయనకు ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాక ృష?న్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. రాధాక ృష?న్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీక ృష?దేవరాయలు, టీడీపీ ఎంపీలు ఉన్నారు.

**హైదరాబాద్-గొల్లపూడి ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించండి** విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ ద ృష్ట్యా కానూరు-మచిలీపట్నం నడుమ ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని గడ్కరీని లోకేశ్ అభ్యర్థించారు. 'హైదరాబాద్-అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్‌హెచ్-65 జాతీయ రహదారిది కీలక పాత్ర. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్-గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా డీపీఆర్‌లో చేర్చండి. విజయవాడలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకరించండి. ఎన్ హెచ్-16 వెంబడి విశాఖలో 20 కిమీ, విజయవాడలో 14.7 కిమీ మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్ల కోసం నాగపూర్ మోడల్‌లో అభివ ృద్ధి ప్రణాళిక సిద్ధం చేశాం. కర్నూలు-ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు మధ్య ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు-ఎన్‌హెచ్ 216 మధ్య దక్షిణ రహదారి, కాణిపాకం వినాయక దేవాలయం లింక్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టండి. బెంగళూరు-చెన్నై రహదారికి నేరుగా కనెక్టివిటీ కోసం రూ.3 వేల కోట్లతో కుప్పం-హొసూరు-బెంగళూరు మధ్య 56 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయండి' అని తెలిపారు.

# రథయాత్రలో విషాదం

భక్తజనం భజనలు, న ృత్యాలు, జయజయధ్వానాల మధ్య ఆనందపారవశ్యంతో సాగుతున్న ఆ రథయాత్ర చివరికి తీవ్ర విషాదంగా ముగిసింది. రథాన్ని లాగుతున్న భక్తులు విసిరివేసినట్లుగా ఎగిరి దూరంగా పడ్డారు. వారిలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. ఫలితంగా అప్పటిదాకా ఉన్న గొప్ప ఆధ్యాత్మిక వాతావరణం కాస్తా ఆప్తులను కోల్పోయినవారి రోదనలతో తీవ్ర విషాదకరంగా మారిపోయింది. ఘోర విద్యుదాఘాతం మిగిల్చిన దారుణం ఇది!! రామాంతపూర్ గోకుల్‌నగర్‌లో ఆదివారం జరిగిన క ృష?ష్టమి వేడుకల్లో సంభవించింది. యాదవ సంఘం తరఫున శ్రీక ృష?డి రథయాత్ర నిర్వహిస్తుండగా పైన 11కేవీ హైటెన్షన్ విద్యుత్తు వైరు నుంచి ఇనుప రథానికి విద్యుత్తు ప్రసరణ జరిగింది. ఫలితంగా రథాన్ని లాగుతున్న భక్తులు తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యారు. హైటెన్షన్ వైర్ల మధ్య నిరుపయోగంగా ఉన్న ఓ కేబుల్ వైరు ముక్క ఘోర ప్రమాదానికి కారణమైంది! ఉప్పల్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయకుండా గోకుల్‌నగర్ నుంచి రాత్రి 8:30 నుంచి 9 మధ్య భక్తులు ఉత్సాహంగా రథయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఆర్టీసీ కాలనీ, పాత రామాంతపూర్, ఎండోమెంట్ కాలనీల మీదుగా సాగుతూ అర్ధరాత్రి 12:30 గంటలకు తిరిగి గోకుల్‌నగర్‌లోని యాదవసంఘం భవన సమీపంలోకి చేరుకుంది. మరో 100 మీటర్ల దూరం వెళితే యాత్ర ముగిసేదే! అయితే ఆ రథాన్ని లాగుతున్న వాహనం మొరాయించింది. ఫలితంగా రథం ముందుకు కదలకపోవడంతో కొందరు యువకులు ఆ వాహనాన్ని పక్కకు తీసి.. చేతులతోనే రథాన్ని లాగేందుకు సిద్ధమయ్యారు. నిర్వాహకుడు రవీందర్ యాదవ్, సంఘం చైర్మన్ కుమారుడు క ృష? యాదవ్‌తో పాటు సురేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డి, ఎంపీ కిషన్ రెడ్డి గన్‌మన్ శ్రీనివాస్, వాహనంతో వచ్చిన గణేశ్, డెకరేషన్ బాయ్ మహేశ్ రథాన్ని లాగారు.

**ఆ కేబుల్ వైర్ తునక లేకపోయివుంటే..** రథాన్ని లాగుతుండగా పైన విద్యుత్తు తీగలు రథానికి అడ్డుగా ఉన్నాయని గుర్తించారు. ఆ వైర్లను కర్రతో పైకి లేపడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో విద్యుత్తు తీగ నుంచి కిందకు వేలాడుతున్న ఒక కేబుల్ వైరు ముక్క ఇనుప రథానికి తగిలింది. ఆ ముక్కలోని కాపర్ వైరు.. అటు 11కేవీ హైటెన్షన్ వైరుకు, ఇటు రథానికి తగలడంతో విద్యుదాఘాతం సంభవించింది. రథాన్ని లాగుతున్న తొమ్మిది మంది దూరంగా ఎగిరిపడ్డారు. వారిలో క ృష? యాదవ్ (21), సురేశ్ యాదవ్ (34), శ్రీకాంత్ రెడ్డి (35), రుద్ర వికాస్ (39), రాజేంద్ర రెడ్డి (45) విద్యుదాఘాతంతో మ ృతిచెందారు. మహేశ్, రవీందర్ యాదవ్, గణేశ్, శ్రీనివాసకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం వేర్వేరు ఆస్పత్రలకు తరలించారు. వీరిలో మహేశ్‌కు చికిత్స చేసి ఇంటికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మ ృతుల్లో క ృష? అవివాహితుడు. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గాంధీకి చేరుకొని మ ృతుల కుటుంబాలను పరామర్శించారు. మ ృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. గాయపడ్డవారికి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.

కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరగడంతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారని, కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రేటర్ పరిధిలో విద్యుత్తు తీగలపై కేబుల్ వైర్లు లేకుండా చూసేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఘటన జరిగిన కొద్దిసేపటికే సౌత్ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖ్ అలీ ప్రమాదస్థలికి రాగా ఆయన్ను మ ృతుల కుటుంబసభ్యులు, స్థానికులు చుట్టుముట్టారు. విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఫలితంగా రామాంతపూర్, ఉప్పల్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మ ృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారంతో పాటు.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని... నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. డిమాండ్లను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్తామని సీఎండీ హామీ ఇచ్చారు. వినాయక చవితి, దసరా ఉత్సవాల వరకు వైర్లపై వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ తీగలను సరిచేస్తామని చెప్పారు. ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వాలని హబ్సిగూడ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ప్రతిమ షోమ్‌ను ఆదేశించారు. గోకుల్‌నగర్ ఘటనలో ఐదుగురి మ ృతిపట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా, శ్రీక ృష?జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చేపట్టిన ఊరేగింపులో విద్యుత్తు షాక్‌తో ఐదుగురు ప్రాణాలుకోల్పోవడం బాధాకరమని, మ ృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్‌చేశారు. ఈ ఘటనలో మ ృతిచెందిన వారి కుటుంబాలకు కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్...

# మద్దతిస్తారా?

జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాక ృష?న్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాక ృష?న్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర?యంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అడవిలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా

నంద్యాల జిల్లా పాణ్యంలోని చెంచు కాలనీకి(ఇందిరమ్మ కాలనీ) చెందిన వీరు.. వివిధ నేరాలకు పాల్పడ్డారని, దోపిడీ దొంగలని పోలీసులు గుర్తించారు. బొగ్గులు కాల్చే పేరిట అటవీ ప్రాంతంలో స్థావరం ఏర్పరుచుకున్నారని నిర్ధారించారు. వీరిలో ఇద్దరు జీవిత ఖైదీలు కూడా ఉండడం గమనార్హం. వివరాలివీ.. తనకల్లు మండలం చెక్కవారిపల్లి సమీపంలోని తెల్ల గరుగుగుట్టపై ఏడు కుటుంబాలు ఆరునెలలుగా ఉంటున్నాయి. ఈ ముఠా కుటుంబాల్లో పలువురు చిన్నపిల్లలు కూడా ఉన్నారు. బొగ్గులు కాల్చుకుంటూ ఉపాధి పొందుతున్నట్లు స్థానికులు భావించారు. ఈ క్రమంలో చెంచుగాడు అనే ఈ ముఠా సభ్యుడొకరు ఇటీవల పాణ్యం పోలీసులకు చిక్కాడు. అతడిచ్చిన సమాచారంతో ఈ ముఠా గుట్టు బయట పడింది. చెంచుగాడిని వెంటబెట్టుకుని నాలుగు రోజుల క్రితం పాణ్యం పోలీసులు కదిరికి వచ్చారు. దొంగల స్థావరాన్ని కనిపెట్టేందుకు డ్రోన్ల సాయం తీసుకున్నారు. కదిరి రూరల్ సీఐ నాగేంద్ర ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలు, 70మంది పోలీసులు, 50మంది స్థానిక యువకులు ఆదివారం రాత్రి వలలు తీసుకుని అటవీ ప్రాంతానికి వెళ్లారు. సోమవారం తెల్లువారుజామున ఆకస్మిక దాడులు నిర్వహించి.. ఏడుగురు దొంగలను అదుపులోకి తీసుకున్నారు. మారణాయుధాలు, నగదు, కొంత బంగారం స్వాధీనం చేసుకున్నారు.

**కరడుగట్టిన ముఠా..** నిందితులు పల్నాడు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, తెలంగాణ, కరా?టక ప్రాంతాల్లో కూడా పలు నేరాలకు పాల్పడి అంతర్రాష్ట్ర ముఠాగా పోలీసు రికార్డుల్లో నమోదయ్యారు. పెద్ద ఎత్తున దారి దోపిడీలు, దొంగతనాలు చేశారని, అత్యాచారాలు, హత్యలకు పాల్పడ్డారని తెలుస్తోంది. ఇటీవల ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో రెండు జంటలపై దాడిచేసి హత్య చేశారనే ఆరోపణలున్నాయి. ఒక్కొక్కరిపై 20 నుంచి 30 కేసులు నమోదైనట్లు సమాచారం. వీరిలో ఇద్దరు జీవిత ఖైదీలు ఉండగా, ఒకరు గుంటూరు జైలు నుంచి పారిపోయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి త్వరలోనే పోలీసులు మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.

**పది తులాల బంగారం స్వాధీనం** దొంగల ముఠాను పోలీసులు అడవిలో పట్టుకున్నారని తెలియగానే సమీప గ్రామాల ప్రజలు, విలేకరులు ఆ ప్రాంతానికి వెళ్లారు. పోలీసులు ఎవరినీ అటవీ ప్రాంతంలోనికి రానివ్వలేదు. దొంగల స్థావరంలో మారణాయుధాలతోపాటు ఒక సంచి నిండా నగదు, బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వదంతులు వ్యాపించాయి. నిందితులను పోలీసు వాహనాల్లో కదిరికి తరలించారు. అనంతరం సున్నపుగుట్ట తండా వద్దకు తీసుకెళ్లి విచారించారు. అక్కడి నుంచి రాయచోటి మార్గంలో పాణ్యంకు తరలించారు. పాణ్యం పోలీసులకు సహకరించి, వివిధ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న అంతర్రాష్ట్ర దొంగలను అదుపులోకి తీసుకున్నామని కదిరి రూరల్ సీఐ నాగేంద్ర తెలిపారు. వారిని పాణ్యం పోలీసులకు అప్పగించామన్నారు. నిందితుల వద్ద పది తులాల బంగారం లభించిందని తెలిపారు.

## దమ్ముంటే అమరావతిలో పర్యటించాలి: జగన్ కు దేవినేని ఉమా సవాల్

వైసీపీ అధినేత జగన్ కు టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సవాల్ విసిరారు. దమ్ముంటే అమరావతిలో పర్యటించాలని, ఇక్కడ జరుగుతున్న అభివ ృద్ధిని స్వయంగా చూడాలని అన్నారు. సోమవారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవినేని మాట్లాడారు. కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడిన వారి కోసం జైలు యాత్రలు చేయడం మానుకుని, రాజధాని పర్యటనకు రావాలని జగన్‌ను ఉద్దేశించి దేవినేని వ్యాఖ్యానించారు. రాజధానిలోని సీడ్ యాక్సెస్ రోడ్డు, సచివాలయం, విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రాంతాలకు జగన్ ఎక్కడికి రమ్మంటే అక్కడికి తాము వస్తామని చెప్పారు. అమరావతి ఎక్కడా మునిగిపోలేదని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే జగన్, అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారని దేవినేని ఉమ ఆరోపించారు. జగన్ మానసిక పరిస్థితి ఏంటో ప్రజలకు అర్థమవుతోందని, అమరావతి అభివ ృద్ధిని సహించలేకే వైసీపీ నేతలు ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఏపీలో ఉచిత బస్సు పథకానికి అదుతేమైన రెస్పాన్స్... ఇక ఘాట్ రోడ్లలోనూ 'స్త్రీ శక్తి' పథకం

**నాలుగు రోజుల్లోనే మహిళలకు రూ.19 కోట్లకు పైగా ఆదా**

**ఘాట్ రోడ్ల బస్సుల్లోనూ పథకం అమలుకు సీఎం గ్రీన్ సిగ్నల్**

**గుర్తింపు కోసం మొబైల్‌లోని సాఫ్ట్ కాపీ చూపినా అనుమతి**

**పథకం అమలు తీరుపై ఆర్టీసీ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష**




ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకానికి అనూహ్య స్పందన లభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు పెద్ద ఎత్తున ఉచితంగా ప్రయాణిస్తున్నారు. కేవలం సోమవారం ఒక్కరోజే 18 లక్షల మందికి పైగా మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని జీరో-ఫేర్ టికెట్లతో ప్రయాణించినట్లు అధికారులు వెల్లడించారు. దీనివల్ల మహిళలకు ఒక్క రోజులోనే రూ.7 కోట్లకు పైగా ప్రయాణ ఖర్చు ఆదా అయింది. ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి గత నాలుగు రోజుల్లో మొత్తం 47 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పొందారు. తద్వారా వారికి సుమారు రూ.19 కోట్ల మేర ఆర్థిక లబ్ధి చేకూరినట్లు అంచనా వేశారు. స్త్రీశక్తి పథకం అమలు తీరు, మహిళల నుంచి వస్తున్న స్పందనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సోమవారం నాడు సచివాలయంలో ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ముఖ్యమంత్రి పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. ప్రయాణ సమయంలో మహిళల గుర్తింపు కోసం ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు, మొబైల్‌లోని డిజిటల్ లాకర్‌లో ఉన్న సాఫ్ట్ కాపీని చూపినా అనుమతించాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, ఇప్పటివరకు మినహాయింపు ఉన్న ఘాట్ రోడ్ల సర్వీసుల్లో కూడా స్త్రీశక్తి పథకాన్ని వర్తింపజేయడానికి సీఎం ఆమోదం తెలిపారు. ఈ మేరకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పథకం వల్ల రోజువారీ ప్రయాణాల్లో తమకు ఎంత డబ్బు ఆదా అవుతుందో మహిళలు ఎంతో సంతోషంగా వివరిస్తున్నారని అధికారులు ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సీఎం, ఉచిత ప్రయాణం వర్తించే బస్సులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సు లోపల, బయట స్పష్టమైన బోర్డులు లేదా స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# దేవాలయ ఆస్తులను పరిరక్షించాలి.






**శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ చరస్థిరాస్తులను పరిరక్షించాలి.**

**భారతీయ జనతా పార్టీ నాయకులు సబ్ కలెక్టర్కు ఫిర్యాదు.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 18 ఆదోని పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయ చర స్థిర ఆస్తులను పరిరక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందరావు, అసెంబ్లీ కన్వీనర్ నాగరాజు గౌడ్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంకు సంబంధించిన ఆస్తులను మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని, దేవాలయ ఆస్తులను పరిక్షించేందుకు చర్యలు ప్రభుత్వం ద్వారా చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజరాజేశ్వరి అమ్మవారు నలభై సంవత్సరాలుగా ఆదోని పట్టణంలోని హనుమాన్ నగర్ ప్రాంతంలో నివాసముంటూ, ప్రజల్లో భక్తి విశ్వాసాలను పెంపొందించి, భక్తుల సహకారంతో శ్రీ రాజరాజేశ్వరి దేవాలయాన్ని నిర్మించి అభివ ృద్ధి చేసి భక్తులందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. దేవాలయానికి, ట్రస్టుకు స్థిర, చర ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటాయని భక్తులు తెలియజేస్తున్నారు అన్నారు. అయితే తేదీన 16-08-2025 తెల్లవారు జామున అమ్మవారు మ ృతి చెందడం పట్ల అనేక అనుమానాలను భక్తులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయితే మూడేళ్ల క్రితం అమ్మవారు ఆరోగ్యం క్షీణించడంతో, స్థానిక వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వారి అనుచరులు దేవాలయం మరియు ఆస్తులపై కన్నేసి వివిధ రూపాలలో కాజేయాలనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అమ్మవారు మరణించే ముందు కోట్ల రూపాయల విలువైన బంగారు, వెండీ, వజ్రాల ఆభరణాలు ఉన్నాయని అందరికి తెలిసిందే. అవన్నీ రాత్రికి రాత్రే మాయమ్మ మాయమవడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల క్రితం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వైసీపీ నాయకులు బలవంతంగా దేవాలయానికి సంబంధించిన ఆస్తులను రాయించుకునేందుకు ఒత్తిడి చేశారని బక్తులందరూ అనుకుంటున్నాం మాటలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు.దేవాలయం ట్రస్ట్కు సంబంధించిన స్థలాలు, ఆస్తుల పత్రాలు కూడా రాత్రికి రాత్రే మాయం చేశారని భక్తులు ఆరోపిస్తున్నారాని అన్నారు.ప్రజలు భక్తి విశ్వాసంతో విరాళాలు ఇచ్చి నిర్మించిన దేవాలయం, దానికి సంబంధించిన ఆస్తులు, ఆభరణాలు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకోసం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం పర్యవేక్షణ చేసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రాజేశ్వరి అమ్మ మ ృతి పై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.దేవాలయం ట్రస్ట్ ఆభరణాలు, స్థలాలు, ఆస్తులపై పూర్తి వివరాలు సేకరించి, ప్రభుత్వ ఆధీనంలో ట్రస్ట్ ఏర్పరిచి, ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలని కోరారు. గతంలో అమ్మవారు ఇచ్చిన రాత పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అన్నీ సేకరించి, వాటిని ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.దేవాలయం నిర్వహణలో భక్తులకు నమ్మకం కలిగే విధంగా పారదర్శక వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయములో జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ, పోలీస్ శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకొని భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నార్త్ మండల అధ్యక్షుడు మహదేవ, సెంట్రల్ మండలం నాగార్జున, సౌత్ మండల మా భాష, పెద్ద తుమ్మల మండల అధ్యక్షుడు గోపి, మహిళ నాయకురాలు వినిత గుప్తా, న్యాయవాది లోకేష్ కుమార్, రామక ృష?, కిరణ్, విశ్వనాథ్, ఉరుకుందు,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం చిన్న జిల్లాలకు వర్తింపజేయాలి.

**నిరుద్యోగ యువత కోసం పార్లమెంట్ లో ప్రస్థావించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .**

పల్లె వెలుగు నంద్యాల. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం చిన్న జిల్లాలకు కూడా వర్తింప జేసి నిరుద్యోగ యువత, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం పార్లమెంట్ లో నిరుద్యోగ యువత, విద్యార్థుల కోసం ప్రశ్నించారు. పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఇంటర్న్షిప్ పథకం (పి ఎం ఐ ఎస్)లో యువత, విద్యార్థుల నుండి భారీ ఆసక్తి ఉన్నప్పటికీ, దానిలో తక్కువ భాగస్వామ్యం ఉందన్న కారణంగా అర్హులైన వారికీ న్యాయం జరగడం లేదన్నారు. ఈ పథకంలో ఉన్న ప్రస్తుత స్టైపెండ్ నిర్మాణం సరిపోదని, ముఖ్యంగా టైర్-1 నగరాల్లో ఉందని హైలైట్ చేసి, మద్దతును సవరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. టైర్-2 నగరాలు, చిన్న జిల్లాలకు కూడా ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం వర్తించేలా సవరణ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు, దీంతో ఎక్కువ మంది విద్యార్థులు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా 7 లక్షల మంది అర్హులు కాగా, 6 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కేవలం 8 వేల మందికి మాత్రమే అవకాశాలు ఉన్నాయని, నా నంద్యాల జిల్లాలో 372 ఆపర్లకు గాను 3000 వేల దరఖాస్తులు చేసుకోగా, 30 మందికి మాత్రమే అవకాశం ఉందని, నెలకు రూ. 5 వేల స్టైఫండ్ సరిపోదని, వీటిని కూడా పెంచాలని, వీటివల్ల అర్హులైన యువతకు సరైన న్యాయం జరగదని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంలో సవరణలు చేసి, చిన్న జిల్లాలకు వర్తింపజేసి, నిధులు పెంచి అర్హులైన వారందరికీ సహాయం చేయాలని యువత కోసం పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.




# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ..కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) ప్రభుత్వ పాఠశాలలలో ఫిజికల్ ట్రైనర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి విజయవాడ కు చెందిన ఎంద్రపల్లి శివ , కోయిల కుంట్ల కు చెందిన మధ్యవర్తి రామక ృష? లు కలిసి నకిలీ ఉద్యోగాలు ఇచ్చి, ఏలూరు లో ట్రైనింగ్ ఇచ్చి, ఆలూరు లో 6 నెలల పాటు పని చేయించుకుని మొత్తం 5 మంది నుండి ఒక్కొక్కరి నుండి రూ. 2 లక్షల నుండి 4 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేశారని పత్తికొండ మండలం, పులికొండ గ్రామం కు చెందిన రాజశేఖర్, నరేష్, లింగరాజు, పీటర్ పాల్ , చైతన్య లు ఫిర్యాదు చేశారు. 2) కుమారుడిని, కోడలు మరియు కోడలు బంధువులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ గణేష్ నగర్ కు చెందిన అజ్మత్ ఖాన్ ఫిర్యాదు చేశారు.

3) ఆదోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దేవదానం, జ్యోతి అనే వ్యక్తులు రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశారని కౌతాళం మండలం, చిరుతపల్లి గ్రామంకు చెందిన రాజు, మునిస్వామి లు ఫిర్యాదు చేశారు. 4) కోడలు, కొడుకు మమ్మల్ని కొట్టి పొదుపు లో వచ్చిన డబ్బులు, బంగారం తీసుకెళ్లారని తుగ్గలి మండలం, గుండాల్ తాండకు చెందిన దానమ్మ, రాముడు నాయక్ దంపతులు ఫిర్యాదు చేశారు. 5) నాకు ముగ్గురు పిల్లలు. మా సొంత తమ్ముడు శివరాజ్ మద్యానికి బానిసై, తల్లిదండ్రులు ఇచ్చిన నా ఆస్తి బాగాన్ని నాకు తెలియకుండా వేరే వాళ్ళకు అమ్మినాడని న్యాయం చేయాలని ఆదోని, స్వామి రెడ్డి నగర్ కు చెందిన తిరుపాలు ఫిర్యాదు చేశారు. 6) బాబు అనే వ్యక్తి నా అంగడి ముందు కూరగాయల బండి పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కర్నూలు, చౌక్ మసీదు కు చెందిన నజీర్ అహమ్మద్ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.



**గడివేముల మండల ప్రాధమిక వ్యవసాయ సంఘం చైర్మన్ గా దేశం సత్య నారాయణ రెడ్డి గారి ప్రమాణ స్వీకారం మరియు సొసైటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు**

నంది పత్రిక గడివేముల ముందుగా మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారిని క్రేన్ తో భారీ గజ మాలతో ఘన స్వాగతం పలికారు ,భారీ జనస%శీ%ద్రోహం తో సొసైటీ ఆఫీస్ వరకు ర్యాలీ గా బయదేరారు, అన%శీ%తరం నూతన సొసైటీ కార్యాలయం మరియు వ్యవసాయ గోడౌన్ ప్రారంభోత్సవం లను ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,నూతన సొసైటీ చైర్మన్ మరియు డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రసంగించారు ఈ కార్యక్రమం లో రాష్ట విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ గారు, రాష్ట ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మండల తహసీల్దార్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు,మరియు మండల నాయకులు ,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## తుఫాన్ వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం





పాణ్యం,ఆగస్టు 18, పల్లె వెలుగు: మండల పరిధిలోని తమ్మరాజు పల్లె గ్రామం వద్ద ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.తమ్మరాజు పల్లె గ్రామానికి చెందిన దూదేకుల వలి (32) స్థానికంగా రెండు టిప్పర్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు.తన ఇంటి నుండి హైవే రోడ్డుపై వెళ్తున్న వలి ని కర్నూల్ నుంచి నంద్యాల వైపుకు వెళ్తున్న తుఫాన్ వాహనం వేగంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలైన వలి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు శాంతిరాం హాస్పిటల్ కు తరలించారు.బలమైన గాయాలతో చికిత్స పొందుతూ మ ృతి.వలి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భయపెడుతున్న గ్రామ సింహాలు



పాణ్యం,ఆగస్టు 18, పల్లె వెలుగు: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లే రోడ్డులతో పాటు ఇతర రహదారులపై వీధికుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ, వివిధ అవసరాల కోసం వచ్చే ప్రజలకు,పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి.రోడ్లపై ప్రయాణించాలంటేనే భయభ్రాంతులకు లోనవుతున్నామనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలు కాలనీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు రోడ్ల వెంట నడవడానికి కూడా భయపడుతున్నారు. రీసెంట్ గా మూడు వారాల క్రితం పిల్లలను గాయ పరిచాయి.కొన్ని కాలనీలలో ద్విచక్ర వాహనాలను కుక్కలు వెంబడిస్తుండటంతో ప్రమాదాలు జరుగుతాయనే ఆందోళన వాహనదారులలో కనిపిస్తోంది.కొన్ని వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో పిల్లలను ట్యూషన్కు గానీ,బయటకు గానీ పంపాలంటే తల్లిదండ్రులు భయపడాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భేటీ.



పల్లె వెలుగు నంద్యాల. న్యూ ఢిల్లీలో సోమవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమయ్యారు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పలు సమస్యలు, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన నిధులపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ద ృష్టికి తెచ్చారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, దేశానికి అంకితభావంతో సేవ చేయడానికి నిరంతర శక్తి ఆ దేవుళ్ళు ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## కలెక్టరేట్ కాంప్లెక్స్ లో జాతీయ చిహ్నం సర్కిల్,ఫౌంటెన్ తో కూడిన పార్కు, సువిధ కాంప్లెక్స్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సోమవారం కలెక్టర్ కార్యాలయ సముదాయ ప్రాంగణం లో నవీకరించిన జాతీయ చిహ్నం సర్కిల్, ఫౌంటెన్ తో కూడిన పార్క్, నూతనంగా నిర్మించిన సువిధ శానిటరీ కాంప్లెక్స్ ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ . కలెక్టరేట్ సుందరీకరణ లో భాగంగా ముఖ భాగంలో జాతీయ చిహ్నం సర్కిల్, ఫౌంటెన్ తో కూడిన పార్కు లను నవీకరించడం జరిగిందన్నారు..పార్కు పచ్చదనంతో, ఆహ్లాదంగా ఉండేలా రక రకాల అలంకరణ మొక్కలను నాటామని కలెక్టర్ తెలిపారు..అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే ప్రజల కోసం, కలెక్టరేట్ లోని కార్యాలయాలకు వచ్చే ప్రజల కోసం సువిధ కాంప్లెక్స్ ను నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ సుందరంగా, పరిశుభ్రంగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దన్న,డిపివో భాస్కర్, ఏవో శివరాముడు , సువిధ శానిటేషన్ సంస్థ అధిపతి సంజయ్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## టెక్లా సాఫ్ట్వేర్ పై సదస్సు





పాణ్యం,ఆగస్టు 18, పల్లె వెలుగు : టెక్లా సాఫ్ట్వేర్ పై రెండు రోజుల సదస్సు సోమవారం ఆర్జీఎం విజయ్ కళాశాలలో ప్రారంభమైంది.సివిల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బి టి ఆర్ కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు.టెక్లా స్ట్రక్చర్స్ పై హ్యాండ్ సెషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక నిర్మాణంలో బి ఐ ఎం పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్వోడి డాక్టర్ శ్రీనివాసులు, శిక్షణ,ప్లేస్మెంట్ సెల్ ఇన్చార్జ్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కెరీర్ వ ృద్ధికి సాంకేతిక నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలిపారు. కన్వీనర్ జి.ఎన్.శ్రీకాంత్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మరియు సానుకూల స్పందన లభించింది.

పల్లె వెలుగు



# నిర్ణీత గడువు లోపు అర్జీలను పరిష్కరించక పోతే చర్యలు తప్పవు





## అర్జీల పరిష్కారంలో ప్రజల నుండి సానుకూల స్పందన ఉండాలి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ..నిర్ణీత గడువు లోపు అర్జీలను పరిష్కరించక పోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిరీ?త గడువు లోపు పరిష్కరించాలని చెప్పినప్పటికీ ఆదోని మున్సిపల్ కమిషనర్ వద్ద 5, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కర్నూలు వద్ద 2, ఇన్స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, కర్నూలు వద్ద 1 అర్జీ గడువు దాటినా పరిష్కరించలేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీల పరిష్కారంపై ప్రభుత్వం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోందని, కొంతమంది అధికారులపై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజలతో బాగా మాట్లాడి వారి సమస్యలను గడువు లోపు పరిష్కరించి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని నగరం లోని వార్డు ప్లానింగ్ %ఆ% రెగ్యులేషన్ సెక్రెటరీ వద్ద 18 రోజుల నుండి 1 అర్జీ పెండింగ్ లో ఉందని, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ నుఆదేశించారు..అలాగే సబ్ రిజిస్ట్రార్, కర్నూలు వద్ద 14 రోజుల నుండి 1 అర్జీ, మున్సిపల్ కమిషనర్, గూడూరు వద్ద 12 రోజుల నుండి, కృష?గిరి, తహసిల్దార్ వద్ద 3 అర్జీలు 7 రోజుల నుండి, తుగ్గలి తహసిల్దార్ వద్ద 2 అర్జీలు 7 రోజుల నుండి, పెండింగ్ లో ఉన్నాయని, సంబంధిత అధికారుల మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీ వచ్చిన 2 రోజులలోనే అర్జీ చూడాలని, అలా చూడని అధికారులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... అర్జీలు చూడని అధికారులకు కేవలం మెమో లు మాత్రం ఇవ్వడం కాదని, మెమో ఇచ్చిన తర్వాత కూడా అలాగే పెండింగ్ లో ఉంటే, వారిని సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 11, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి వద్ద ఒక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బంగారు కుటుంబాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయి అని చేసే నీడ్ అసెస్మెంట్ సర్వేలో అని మండలాలు 99 శాతం పనులు పూర్తి చేస్తే కేవలం గూడూరు మండలం మాత్రం 85 శాతం చేశారన్నారు. .గూడూరు మున్సిపాలిటీ లో కేవలం 600 ఉన్నప్పటికీ, ఇంకా 120 పెండింగ్లో ఉండడం ఏంటని కలెక్టర్ గూడూరు మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. త్వరితగతిన సర్వే పూర్తిచేయాలన్నారు.. సర్వే లో పి 4 పాలసీ కింద పేదవారైన బంగారు కుటుంబాలు మాత్రమే ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి నగర్ రోడ్డు వర్షాలకు అతలాకుతలం.

### ఇబ్బంది పడుతున్న ప్రజలు. పట్టించుకోని అధికారులు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణం నందమూరి నగర్ రోడ్లు వర్షానికి అతలాకుతలం అయ్యాయని, ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు చూస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి యూనుస్ తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎస్ ఎం డి యూనుస్ మాట్లాడుతూ నందమూరి నగర్ వెళ్లే దారి చాలా అద్వానంగా తయారు అయింది ఈ సమస్యను గౌరవ మంత్రి తనయుడు అయినా ఎన్ ఎం డి ఫీరోజ్ ని సంప్రదించగ, అకాల వర్షాల వల్ల నందమూరి నగర్ రోడ్డు మీద దృష్టి పెట్టలేదని కాకపోతే వర్షం తగ్గినా వెంటనే యుద్ధ ప్రతి పాదంగా రోడ్డు మారమ్మతులు చేస్తాం అని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.అందుకు ముస్లిం హక్కులా పోరాట సమితి కార్య వర్గసభ్యులు హర్షం వ్యక్తం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎం హెచ్ ఏ హుస్సేన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సెక్రటరీ సయ్యద్ గులాబ్, జనరల్ సెక్రటరీ ఎం.హెచ్.ఏ. అత్తావుళ్ళ, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు కరాటే మాబాష, స్టేట్ జనరల్ సెక్రటరీ ఖాజా బాబా, నంద్యాల గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, జిల్లా జైన్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, యూత్ ప్రసిడెంట్ సాదిక్, జిల్లా సెక్రటరీ మొహమ్మధ్ సలీమ్ తది తరులు పాల్గొన్నారు.

# నోటీసులు లేకుండానే మార్కింగ్ వేస్తారా?



బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 18: ఎలాంటి నోటీసులు లేకుండానే తమ ఇళ్లకు మార్కింగ్ వేయడం ఏమిటని బస్టాండ్ వాసులు ప్రశ్నిస్తున్నారు. బండి ఆత్మకూరు బస్టాండ్ ప్రజలు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. బస్టాండులో నివసిస్తున్న రఫీ, జావిద్ తదితరులు సోమవారం స్థానిక బండి ఆత్మకూరు తహసిల్దారు కార్యాలయంలో తమ సమస్యలను విన్నవించుకున్నారు. కల్వకుర్తి నంద్యాల 127 హైవేలో ప్రభుత్వం నిర్ణీతించిన మ్యాప్ ప్రకారం జరగకుండా ప్రభుత్వం జారీ చేసిన ఫుజిట్ నోటిఫికేషన్ ప్రకారం కాకుండా సర్వేనెంబర్ 460, 461 లలో నివాసం ఉంటున్న తమ ఇళ్లకు మార్కింగ్ లు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గతంలో అప్పటి నంద్యాల జాయింట్ కలెక్టర్ కి సమస్యను తీసుకెళ్లగా అప్పట్లో ఆర్డీవో తాసిల్దార్ మండల సర్వేలతో సర్వే చేయించి హద్దులు నిర్ణయించారన్నారు. కానీ హైవే అధికారులు తని ఆదివారంలో బస్టాండ్ ప్రాంతంలోని తమ ఇళ్లకు ఎలాంటి సమాచారం లేకుండానే మార్గంలో వేశారన్నారు. నేషనల్ హైవే అథారిటీ విడుదల చేసిన గజిట్ లో తమ నివాస గృహాలు లేవని అలాగే అవార్డులో కూడా తమ పేర్లు లేవని ప్రభుత్వ నుండి ఎటువంటి నోటీసులు కానీ నష్టపరిహారం కానీ అందలేదని అయినప్పటికీ హైవే అధికారులు తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 460, 461లలో నేషనల్ హైవే 167 కి సంబంధించి సర్వేల సమక్షంలో సరిహద్దులు నిర్ణయించాలని అధికారులను కోరారు.

# దోమల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలి

## దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రజలకి అవగాహన కల్పించండి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దోమల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో ఆగస్టు 20 వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది "మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం" అనే థీమ్ తో ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.. దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నియంత్రణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకి అవగాహన కల్పించాలని కలెక్టర్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా మండల స్థాయి స్పెషల్ అధికారులు కూడా పర్యటనలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా ప్రజలకు ఈ అంశాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు మురుగు కాలువలో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే శానిటేషన్ సిబ్బందితో క్లీన్ చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. పారిశుధ్యం, నీటి ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియలను కూడా చేపట్టాలన్నారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం లాంటివి ఉంటే వారిని దగ్గరగా ఉండే ఆరోగ్య కేంద్రాలకు తీసుకొని వెళ్లాలని కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్రెష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం "ఫ్రైడే – డ్రైడే" ను పాటించి దోమల నివారణకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి .నవ్య, డిఆర్ఓ సి .వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా. శాంతి కళ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నంద్యాలలో ఘనంగా రాయలసీమ హాస్పిటల్ ప్రారంభం



నంద్యాల . ఆగస్ట్ 18 . (పల్లె వెలుగు ): నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ నందు రాయలసీమ హాస్పిటల్ ను వైసి విషు? వర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైసి విషు?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పుడు నూతన భవనంలో రాయలసీమ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నంద్యాల పట్టణంలోని డాక్టర్లు ప్రజలు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# భూ నిర్వాసితుల కు అండగా నిలిచిన సిపిఎం

## రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ని అరెస్టు చేయడం సిగ్గుచేటు.
## కరేడు లో బలవంతపు భూసేకరణ ఆపాలి.
## అరెస్టు చేసిన సిపిఎం, రైతు సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలి.



నంద్యాల . ఆగస్ట్ 18 .పల్లె వెలుగు :నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు కార్లు పంటలు పండే 8000 ఎకరాల భూమిని ఇండోసోల్ కంపెనీకి అప్పగించడానికి బలవంతంగా రైతుల నుండి భూసేకరణ చేయటాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు సిపిఎం పార్టీ, ప్రజాసంఘాలు చలో కరేడు కార్యక్రమం లో భాగంగా అక్కడికి వెళ్లిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు గారిని మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర,జిల్లా మండల గ్రామ నాయకులను, ప్రజలను బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి, బలవంతంగా ఈడ్చుకుంటూ వెహికల్స్ లో ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని ఖండిస్తున్నామని, ఇలా చేయటం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామచంద్రుడు సిపిఎం జిల్లా నాయకులు వి. బాల వెంకట్ గార్లు సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా రైతుల నుండి బాగా పంటలు పండే భూముల్ని లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం దుర్మార్గమైన చర్య అని, అందులో భాగంగానే కరేడు గ్రామంలో 8000 ఎకరాల భూమిని ఇండోసోల్ కంపెనీకి అప్పగించే ప్రయత్నంలో జులై 4వ తేదీన గ్రామసభ నిర్వహిస్తే గ్రామంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించి, విలువైన మా భూములను ఇండోసోల్ కంపెనీకి ఇచ్చేది లేదని తేగేసి చెప్పి , గ్రామసభ తీర్మానం చేశారు. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా కార్పొరేట్లకు అమ్ముడుపోయి వారి స్వప్రయోజనాల కోసం ఉడిగం చేస్తూ, రైతుల కడుపు కొట్టి గ్రామంలోని ప్రజలందరికి ఉపాధి లేకుండా చేసేందుకై కంకణం కట్టుకున్నది. అందుకు ఒప్పుకోని కరేడు గ్రామ రైతులు ప్రజలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలిచి బలవంత భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకు రాష్ట్రంలోని సిపిఎం, వామపక్షాలు, రైతు సంఘాలు కరేడు గ్రామ ప్రజలకు అండగా నిలబడి చలో కరేడు కార్యక్రమం లో పాల్గొనుటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు గారిని బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్లలో ఎక్కించడం చూస్తే రాష్ట్రంలో నియంతల పరిపాలన అమలవుతున్నట్టు కనిపిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పేద రైతులు ప్రజల కడుపులు కొట్టి బలవంతంగా వారి నుండి లక్షలాది ఎకరాలభూములను లాక్కొని , కేవలం వందల ఎకరాల్లో మాత్రమే పరిశ్రమలు పెట్టి మిగిలిన భూములను కార్పొరేట్ కంపెనీల రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుపుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదనీ, మాటల్లో రైతుల గురించి గొప్పగా ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణలో రైతుల నడ్డి విరిగేలాగా విధానాలను అవలంబిస్తున్నది అన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అక్రమంగా, దౌర్జన్యంగా అరెస్ట్ చేసిన సిపిఎం, రైతు సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని, కరేడులో బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. అట్లా జరగనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఆందోళన నిర్వహిస్తారని తెలిపారు.



# ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ కు ఘన సన్మానం.



పల్లె వెలుగు నంద్యాల. ఢిల్లీలో ఏపీ మంత్రి నారా లోకేష్ సోమవారం కేంద్రమంత్రులు అశ్వినీ వైష్?వ్, నితిన్ గడ్కరీ. హర్దీప్‌సింగ్, సోనోవాల్, పీయూష్ గోయెల్. జైశంకర్ లతో విడివిడిగా భేటీ అయ్యేందుకు వచ్చి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయం సందర్శించారు. ఢిల్లీ కి వచ్చి పార్లమెంట్ ఆవరణలోని టీడీపీ ఎంపీ కార్యాలయంకు వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను టీడీపీ, జనసేన ఎంపీలు ఘనంగా సత్కరించారు. ఏపీకి సంబంధించిన పలు ప్రతిపాదనలు కేంద్ర మంత్రులకు నారా లోకేష్ బృందం అందజేయనున్నది.

# శివపురం మరియు సింగరాజుపల్లి గ్రామాల రాకపోకలు బాంద్

## - 50.8 మీ. మీ ల వర్షపాతం నమోదైంది



కొత్తపల్లి- పల్లె వెలుగు : మండలంలోని శివపురం మరియు సింగరాజు పల్లె గ్రామాల రాకపోకలు ఆగిపోయాయి శివపురం నుంచి దాదాపు 11 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి ఆదివారం రాత్రి 50.8 మీ మీ వర్షపాతం నమోదు అయినట్లు తాసిల్దార్ ఉమారాణి ఎస్ ఐ జయ శేఖర్ తెలిపారు గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి ఆదివారం రాత్రి 50.8 మీ మీ వర్షపాతం నమోదు అవ్వడంతో మల్లే వాగు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అత్యవసర పని ఉన్నవారు ట్రాక్టర్ సహాయంతో వాగు దాటిస్తున్నారు పెద్దవాగు పరిశీలించిన తహసీల్దార్ ఉమారాణి ఎస్సై జయ శేఖర్ ఆ శివపురం సింగరాజుపాలెం గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ బ్రిడ్జి, యెర్రమఠం వాగు వద్ద వంతెనపై రెండు అడుగుల నీరు ప్రవహిస్తుండంతో అధికారులు పరిశీలించి ప్రమాదాలు జరుగకుండా పోలీస్ బలగాలతో పాటు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు ప్రస్తుత వరద ఎలాంటి ప్రమాదం లేదన్నారు

# కోట శ్రీనివాసరావు ఇంట మరో విషాదం... భార్య కన్నుమూత

విలక్షణ నటుడు, దివంగత కోట శ్రీనివాసరావు కుటుంబంలో మరో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన కన్నుమూసి నెల రోజులు కూడా గడవక ముందే, ఆయన అర్ధాంగి రుక్మిణి (75) సోమవారం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని తన నివాసంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నెల రోజుల క్రితం, జూలై 13న కోట శ్రీనివాసరావు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే.

# రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ





**పెద్ద హరివాణం రైతు సేవ కేంద్రం ఆకస్మిక తనిఖీ.**
**క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు.**
**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పిఎల్ వరలక్ష్మి.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 18 జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి.ఎల్. వరలక్ష్మి ఈరోజు ఆదోని మండలంలోని పెద్దహరివాణం రైతు సేవా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి, యూరియా పంపిణీని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి.ఎల్.వరలక్ష్మి మాట్లాడుతూ పెద్దహరివాణం గ్రామ రైతు సోదరులకు దాదాపు 560 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు తప్పనిసరిగా అసలు పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకువచ్చి యూరియా పొందాలని సూచించారు.యూరియా తీసుకునే ప్రతి రైతు ఈ-పాస్ మిషన్‌లో బయోమెట్రిక్ నమోదు చేయడం తప్పనిసరి అని తెలియజేశారు. వర్షాలు తగ్గిన తర్వాత కూడా రైతులకు సమ ృద్ధిగా యూరియా సరఫరా చేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు.తరువాత పెద్ద హరివాణం గ్రామంలోని పత్తి పంట పొలాలను సందర్శించి, అధిక వర్షాల నేపథ్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పత్తి పంట యాజమాన్య పద్ధతులపై సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదోని బి. బాలవర్ధి రాజు, కర్నూలు టెక్నికల్ వ్యవసాయ అధికారి రాఘవేంద్ర, ఆదోని మండల వ్యవసాయ అధికారి బివిజి సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి పి.సతీష్ , గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాస నాయక్,సాంబశివుడు,పెద్దహరివాణం గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యునిగా బి టి నాయుడు ప్రమాణ స్వీకారం వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు,**
**కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప**
**వైసిపి చైర్మన్, వైస్ చైర్మన్ హాజరు కాలేదు**
**భారీగా తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు**

ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 18 ఆదోనిలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ ఎక్స్ అఫీషియో సభ్యునిగా బిటి నాయుడు ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి హాజరు ఎమ్మెల్యే పార్థసారథి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కురవ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హాజరయ్యారు బి టి నాయుడు మాట్లాడుతూ ఆదోని ని అన్ని రకాలుగా అభివ ృద్ధి చేస్తామని మరోసారి ఆదోని అంటే సెకండ్ బాంబే విధంగా కేంద్రం నుంచి రాష్ట్రాల నుంచి నిధులు తీసుకువచ్చి అభివ ృద్ధి చేస్తామని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ నాపై నమ్మకం ఉంచి నాకు రెండుసార్లు కర్నూల్ పార్లమెంటు సీటు ఇవ్వడం జరిగిందన్నారు అలాగే రెండుసార్లు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు అలాగే ఇప్పుడు కూడా మునిసిపల్ ఆఫీషి యో నెంబర్ గా నాకు అవకాశం కల్పించారని నేను ఆదోని మా ఎమ్మెల్యే మా మీనాక్షి నాయుడు మా కూటమి ప్రభుత్వ హయములో అభివ ృద్ధి చేస్తామని ఆయన అన్నారు జోడి ఎద్దుల బండిలాగా ఆదోనిని అభివ ృద్ధి చేసమన్నారు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోనిని డబుల్ ఇంజన్ సర్కార్తో అభివ ృద్ధి చేస్తామని అన్నారు ఇక్కడ ఉన్నటువంటి మున్సిపల్ చైర్మన్ పదవికి ఎక్కువ వైసిపి మెజార్టీ ఉంది మాకు బలం తక్కువ ఉందని అందుకోసం అభివ ృద్ధి చేద్దామంటే వైసీపీ కౌన్సిలర్లు సహకరించడం లేదని అన్నారు నేను ఆరు కోట్లు నిధులు తెస్తే ఇంతవరకు పని ప్రారంభం కాలేదు అన్నారు చైర్మన్ కౌన్సిలర్లు ఏదన్న ఆమోదిస్తే ఆ డబ్బు ఖర్చు అవుతుంది ఆధుని అభివ ృద్ధి చెందుతుంది ఇంకా ఏమైనా నిధులు తీసుకురావడానికి మాకు అవకాశం ఉంటుంది అన్నారు వచ్చే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచు ఎలక్షన్లో మా సత్తా ఏంటో చూపించి మా మెజార్టీ నిరూపించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ ఆదోని అభివ ృద్ధికి అందరూ సహకారం కావాలని అందరూ



కలిసిమెలిసి పోతనే ఆదోని అభివ ృద్ధి చెందుతుందని ఆయన అన్నారు వైసిపి మాజీ ఎమ్మెల్యే మా కౌన్సిలర్లు చైర్మన్లు టిడిపి నాయకులు బిజెపి నాయకులు అందరూ కలిసి గెట్ టు గెదర్ ప్రోగ్రాం పెట్టుకుని ఆధుని సమస్యలను పరిష్కరించే విధంగా క ృషి చేయాలని ఆయన అన్నారు రాజకీయం వేరు అభివ ృద్ధి వేరు అందుకోసం అభివ ృద్ధికి ఎవరు అడ్డుపరరాదని అభివ ృద్ధి చేసుకుంటే పోవడం మంచిదని అప్పటి ఆధునికి మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆలూరు టిడిపి వీరభద్ర గౌడ, తిమ్మప్ప బుద్ధారెడ్డి శ్రీకాంత్ రెడ్డి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియుభారీగా తెలుగు తమ్ముళ్లు జనసైనికులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 66 ఫిర్యాదులు



**-విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**
**-ఫిర్యాదిదారుల సమస్యలను నిరీ?త గడువు లోపల పరిష్కరించండి**
**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల . ఆగస్ట్ 18 పల్లె వెలుగు :నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 66 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఫిర్యాదులలో కొన్ని..1). బండిఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన చిన్న మద్దిలేటి మరి కొంతమంది రైతుల యొక్క 60 లక్షల విలువ గల 4000 వరి ధాన్యం బస్తాలు బండిఆత్మకూరు మండలం చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారి శాఖమూరి.సుబ్బారెడ్డి కొని వారం రోజులలో డబ్బులు ఇస్తానని కరా?టక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వాటిని అమ్మి డబ్బులు పోవు చేసుకుని మాకు ఇవ్వకుండా మమ్మల్ని మోసం చేస్తున్నాడని నాకు న్యాయం చేయండని జిల్లా ఎస్పీ కి రైతులు ఫిర్యాదు చేశారు.2). నాకు ఉద్యోగం ఇప్పిస్తానని లక్క. హరి ప్రసాద్ నా వద్ద నుండి 99,000/- రూపాయలు ఫోన్ పే ద్వారా తీసుకుని ఇంతవరకు జాబ్ చూపించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఉన్నాడని నాకు న్యాయం చేయండని పాణ్యం మండలం భూపనపాడు గ్రామానికి చెందిన వినోద్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).హైదరాబాదులో నివాసం



ఉంటున్న విజయ శ్యామలాదేవి గారి నుండి 6.08 సెంట్లు పొలం కొనుటకు 67,50,000/-అగ్రిమెంట్ రాయించుకుని లక్ష రూపాయలు అడ్వాన్స్ గా ఇవ్వడం జరిగింది. ఎన్నిసార్లు సంప్రదింపులు జరిపిన సమాధానం లేదు కావున వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండని రుద్రవరం మండలం డి. కొట్టాల గ్రామానికి చెందిన శరభారెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.4).ఆకుల. రమేష్ యాదవ్ మీసేవ కోఆర్డినేటర్ గా మరియు డాక్యుమెంట్ రైటర్ గా బండి ఆత్మకూర్ నందు పనిచేయుచున్నాడు. ఆధార్ సెంటర్ మంజూరు కావాలంటే బోయ రాజశేఖర్ కి 20,000/- రూపాయలు పంపమని చెప్పగా నేను పంపించాను. డబ్బులు తిరిగి ఇవ్వకుండా మరియు ఎలాంటి అనుమతులు ఇప్పించకుండా ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన ముస్తాక్ భాష జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# అట్టహాసంగా గ్రామ క్రీడా పోటీలు

పల్లె వెలుగు-కోసిగి. మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకోత్సవం పురస్కరించుకుని గ్రామ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు మరియు ఆయా పార్టీల నాయకులు ఆధ్వర్యంలో గ్రామ క్రీడా పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలు అట్టహాసంగా జరిగాయి. క్రీడా పోటీలను చూసేందుకు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. 175 కేజీల గుండును ఎత్తి మొదటి బహుమతిగా కరా?టక రాష్ట్రానికి చెందిన కప్పగల్.కరణ ఎత్తి మొదటి స్థానంలో నిలిచాడు. ఈయనకు 5100 రూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ నగదును వైసిపి జిల్లా కార్యదర్శి , మండల ఇన్చార్జ్ మురళీమోహన్ రెడ్డి అందజేశారు. గుండు ఎత్తుట రెండవ బహుమతి శారదల్లి. సక్కీరప్ప కు 5000 రూపాయలు నగదును కోసిగి మండల వైసీపీ కన్వీనర్ బెట్టన్న గౌడ్ అందజేశారు. పరుగు పందెం పోటీల్లో మొదటి బహుమతి పెద్ద తుంబళం.ఈరన్న కు 4100, రెండో బహుమతి పెద్ద తుంబళం.తిమ్మప్ప కు2600 నగదును కమిటీ సభ్యులు అందజేశారు. 220 కేజీల ఇసుక సంచి ఎత్తుట పోటీల్లో కరా?టక రాష్ట్రానికి చెందిన మడినాళ. యల్లాలింగ మొదటి స్థానంలో నిలిచాడు. ఈయనకు 7100 రూపాయలు నగదును మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్రారెడ్డి అందజేశారు. 220 కేజీల ఇసుక బస్తా ను ఎత్తి రెండవ స్థానంలో శారదల్లి. వాల్మీకి మరియప్ప నిలిచాడు .ఈయనకు 4100 రూపాయల నగదును కోసిగి మాజీ సర్పంచ్. టిడిపి నాయకులు ముత్తురెడ్డి నగదును అందజేశారు. మూడు జంపులు ( స్టెప్పులు ) ఎగురుట మొదటి బహుమతి 1500 , రెండో బహుమతి వెయ్యి రూపాయలు నగదును కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అయ్యన్న , రామిరెడ్డి , రామలింగ మరియు కందుకూరు గ్రామ ఉరుకుంద ఈరన్న స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి



పాణ్యం,ఆగస్టు 18, పల్లె వెలుగు: నంద్యాల జిల్లా శాంతిరామ్ మెడికల్ కాలేజీ నందు సూార్తిదాయకంగా యాంటీ ర్యాగింగ్ వీక్, విద్యార్థులు తమ భవిష్యత్తును ద ృష్టిలో పెట్టుకొని ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య తెలిపారు.ర్యాగింగ్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడానికి మరియు విద్యార్థులందరికీ సురక్షితమైన మరియు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని పెంపొందిండానికి (యు జి సి మరియు ఎన్ఎంసి చొరవతో) ర్యాగింగ్ వ్యతిరేక వారాన్ని శాంతిరామ్ మెడికల్ కళాశాల లో సోమవారం నాడు సూార్తి దాయకంగ నిర్వహించారు.శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాగింగ్ పై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల తాలూకా సిఐ ఈశ్వరయ్య మాట్లాడుతూ ర్యాగింగ్ ఏ రూపంలోనైనా బాధితులపై తీవ్రమైన శారీరక మరియు మానసిక పరిణామాలను కలిగిస్తుంది.అందువల్ల అందరు విద్యార్థులు రాగింగ్ భూతానికి దూరంగా ఉండాలని తెలిపారు.ఒక్కసారి ర్యాగింగ్ కేసులో ఇరుక్కుంటే విద్యార్థుల పేరు మీద కేసులు ఆన్ లైన్ నమోదు ఐతే ఉద్యోగాలు రావని వారు తెలిపారు.ప్రిన్సిపల్ డాక్టర్ వసంత్ చావన్ మాట్లాడుతూ శాంతిరామ్ విద్యా సంస్థల్లో రాగింగ్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని వారు అన్నారు.అలాగే కళాశాలలో ర్యాగింగ్ సంఘటన జరిగితే విద్యార్థులు ధైర్యంగా కాలేజీలో డిస్పే చేసిన నెంబర్ లకు కాల్ చేయాలని,మీ నెంబరు సీక్రెట్ గా ఉంచి విచారణ జరుపుతామని అన్నారు.అనంతరం యాంటీ ర్యాగింగ్ వీక్ ముగింపు సందర్భంగా విద్యార్థుల తో కళాశాలలో ర్యాగింగ్ వద్దు అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ,శ్రీకాంత్, సర్జరీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ %డ% హెచ్ఓడి మరియు చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీహరి డిప్యూటీ హాస్టల్ వార్డెన్లు,డా.అంజలి,డా క్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శ్రీదేవి మైక్రోబయాలజీ ప్రొఫెసర్,సైకియాట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా సీందూజా,పాల్గొన్నారు.




## ఘనంగా ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకోత్సవం



కోసిగి. మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో ఉరుకుంద ఈరన్న స్వామి పల్లకోత్సవంను ఘనంగా నిర్వహించారు.గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ గ్రామం మీదుగా గ్రామ సమీపాన ఉన్న తుంగభద్ర నది తీరంలో సోమవారం స్వామివారికి మూలవిరాట్ కు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో చక్రస్నానం చేశారు. శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఉరుకుంద దేవాలయం నుంచి ఆయా గ్రామాల మీదుగా తుంగభద్ర నదిలో స్వామి వారి మూల విరాట్ , చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేసి నది జలాలతో పవిత్ర చక్రస్నానం అనంతరం గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కులు చెల్లించారు. ఈ పల్లకోత్సవాన్ని పురస్కరించుకొని కరా?టక , తెలంగాణ నుంచి వేలాదిమంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. టిడిపి నాయకులు మంత్రాలయం మంచాల సొసైటీ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి , ముత్తు రెడ్డి , రామిరెడ్డి , కురువ. అయ్యన్న , రామిరెడ్డి , రామలింగ ,కందుకూరు గ్రామ వైసిపి నాయకులు బెట్టన్న గౌడు , జడ్పిటిసి పవిత్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పల్లకోత్సవం సందర్భంగా గ్రామంలో వివిధ రకాల గ్రామ క్రీడా పోటీలు నిర్వహించారు. పల్లకోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు...

## వాగులు దాటే ప్రయత్నం చేయొద్దు.

**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**



మహానంది, పల్లె వెలుగు అల్పపీడనం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మహానంది మండలం ఎంసీ ఫారం గ్రామం సమీపంలోని పాలేరు వాగును పరిశీలించారు. ఉధ ృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. నల్లమల్ల అడవి ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు.రాత్రి సమయంలో పాలేరు వాగు అధికంగా నీరు ప్రవాహం ఉండే అవకాశం ఉందన్నారు. ఆ సమయంలో వాగు దాటడానికి ప్రయత్నించవద్దని తగు సూచనలు చేశారు.

## అక్రమ బంకులపై నోటీసులు

సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 18 సి బెలగల్ మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రహరీ చుట్టూ వెలసిన అక్రమ స్థావరాలపై సి బెలగల్ మండలాభివ ృద్ధి అధికారి రాణమ్మ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులచే బంకులకు నోటీసులు అతికించారు నాలుగు రోజుల్లో బంకులు తీయకపోతే మేమే తీసేస్తామని నోటీసులో పేర్కొన్నారు



# వర్షాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు.

**జిల్లావ్యాప్తంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు తెలుసుకుంటున్నా పోలీస్ అధికారులు.**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల. విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరిక ఉన్న నేపద్యంలో నంద్యాల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అప్రమత్తతో వ్యవహరించాలని అధికారులను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశించారు. ఈ సందరరేగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. భారీ వర్షం లేదా ఈదురుగానుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు అని తెలిపారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలుచున్న ప్రదేశాలలో , రోడ్డు పక్కన కాలువలో నీరు పైకి ప్రవహించే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తలతో వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.చెరువులు, కుంటలు, నదులు, కాలువలు మరియు ఇతర జలాశయాలను నిరంతరం పోలీసు అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ప్రమాదకర స్థాయిలో నీరు ఉన్న ప్రదేశాలలో, లోతును సూచించే మరియు ప్రమాదం గురించి హెచ్చరించే బోర్డులను ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలి ఉదాహరణకు, “లోతుగా ఉంది, దయచేసి దూరంగా ఉండండి”, “ఈత కొట్టడం నిషేధం”, “పిల్లలు లోపలికి అనుమతించబడరు” వంటి సంకేతాలు ఉపయోగించాలన్నారు.గ్రామ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఉద ృతంగా ప్రవహించే కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాల్సిన ఆవశ్యకతను వివరించినీటిలో దిగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి వనరుల దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలని, ముఖ్యంగా వర్షాలు పడుతున్నప్పుడు లేదా నీటిమట్టాలు ఎక్కువగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్న ప్రాంతాలు, కట్టలు బలహీనంగా ఉన్న ప్రదేశాలు, మరియు చరిత్రలో వరదలు వచ్చిన ప్రాంతాలను గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం



ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు.వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం ఉంటే, గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు అందించడానికి ఏర్పాట్లు చేయాలని (ఉదాహరణకు, మైకులు, మొబైల్ సందేశాలు) చెప్పారు.ప్రజలను తరలించాల్సిన అవసరం ఏర్పడితే, సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. వర్షాకాలంలో ప్రజల భద్రతకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశించారు.

# “సొసైటీ చైర్మన్ గా మీసేవ ఆంజినేయులు ప్రమాణం”...



**- సొసైటీ డైరెక్టర్లు గా చిన్నకడుబురు ఎం.జి నరసన్న, పెద్దకడుబూరు సాలే అనుమేష్ లు ప్రమాణం.**
**- ముఖ్య అతిధులుగా టీడీపీ తాలూకా ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి, నరవ రామకాంత్ రెడ్డి లు హాజరు...**

(పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి షబ్బీర్ షా/ పెద్దకడుబూరు మండలం ఆగస్టు 18 :- సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో చంద్రమ్మ భవన్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా తలారి మీసేవ ఆంజినేయులు మరియు డైరెక్టర్ సభ్యులుగా చిన్నకడుబురు ఎం.జి నరసన్న, సాలె అనుమేష్ లు టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ సిఈఓ మురళి రెడ్డి ప్రమాణం చేయించారు... టీడీపీ ఇంచార్జి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా సొసైటీ పాలక మండలి పని చేయాలని, కొత్తగా చైర్మన్ మరియు డైరెక్టర్లుగా నియమితులైన వ్యక్తులు సొసైటీ అభివ ృద్ధికి, రైతుల సంక్షేమానికి పాటుపడి మంచిగుర్తింపు తెచ్చుకోవాలని హితవు పలికారు.సొసైటీ పరిధిలోని రైతులకు రుణాలు, ఎరువులను సకాలంలో అందించడానికి క ృషి చేయాలని సూచించారు. టీడీపీ పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తప్పకుండా న్యాయం చేస్తానని, విభేదాలకు పోవొద్దని సూచించారు.

**- నరవ రామాకాంత్ రెడ్డి మాట్లాడుతూ** ఒక నీతి మంతుడు, నిస్వార్థ పాత్రుడు, నిజాయితీ పరుడైన తలారి మీసేవ ఆంజినేయులు ను సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా పెద్దకడుబూరు వ్యవసాయ పరపతి సంఘాన్ని కీర్తి శేషులు నారాయణ రెడ్డి పూర్వం స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుండి శివరామి రెడ్డి, యల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరవ రంగారెడ్డి, నరవ సోమిరెడ్డి, బాపురం హనుమంత రెడ్డి లు ఇలా చాలా మంది రెడ్లు ఈ సొసైటీ పరిపాలన కొనసాగించడం జరిగిందన్నారు. అలాంటి ఈ గొప్ప స్థానంలో తలారి మీసేవ ఆంజనేయులును కూర్చోబెట్టడం సంతోషదాయకమన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సి రిజర్వేషన్ లో పంచాయతీ సర్పంచ్ గా టీడీపీ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎవ్వరు లేనప్పుడు, మీసేవ ఆంజనేయులు ముందుకు వచ్చి తన ఎకరా పొలం కూడా అమ్మి ఆనాడు పోటీలో నిలబడ్డం జరిగిందన్నారు. కానీ ఆనాడు సర్పంచ్ పోటీలో ఆయన ఓడిపోయినప్పుడు, అధర్య పడొద్దు అండగా టీడీపీ పార్టీ ఉంటుందని భవిష్యత్ లో ఒక మంచి గొప్ప స్థానంలో ఆయనను నిలబెడతామని ఆరోజే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ మాట మేరకు టీడీపీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మీసేవ ఆంజినేయులు ను ఈనాడు పెద్దకడుబూరు సొసైటీ అధ్యక్షుడిగా చేయడం జరిగిందన్నారు. అంతే కాదు చాలా కాలంగా టీడీపీ పార్టీ కోసం మరియు మండలంలో నరవ రామాకాంత్ రెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతి టీడీపీ కార్యకర్తకు భవిష్యత్ లో మంచి స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాబట్టి కార్యకర్తలందరు టీడీపీ పార్టీ భాలోపేతం కోసం కష్టపడండి పార్టీ మీ కోసం ఎప్పటికి అండగా ఉంటుందన్నారు. 2024 ఎన్నికలలో నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్ర రెడ్డి ని పార్టీ అధిష్టానం నిలబెడితే, అప్పుడు ఆయనకు పెద్దకడుబూరు మండలంలో మద్దతు తెలిపినందుకు, అనేక మంది ఆయనను డబ్బులకు అమ్ముడు పోయాడని తప్పుగా అనుకోవడం భాదను గురించేసిందని తన ఆవేదన వ్యక్త పరిచారు. కానీ ఎప్పుడు టీడీపీ పార్టీ కోసం, మండలంలోని కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడ్డానని, నమ్ముకున్న కార్యకర్తల కోసం కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఆవేదన చెందుతూ హామీ ఇచ్చారు.

**- నూతన సొసైటీ అధ్యక్షుడు మీసేవ ఆంజినేయులు మాట్లాడుతూ** ఈ ప్రమాణ స్వీకారానికి తరలి వచ్చిన కూటమి కుటుంబ సభ్యులందరికి క ృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో సొసైటీ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్రరెడ్డికి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డికి మరియు టీడీపీ ముండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివ ృద్ధికి, రైతుల సంక్షేమానికి తన వంతుగా క ృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. చాలా కాలంగా సిదిలావస్థకు చేరిన సొసైటీ ని రాబోయే రోజుల్లో రాఘవేంద్ర రెడ్డి, రమాకాంత్ రెడ్డి సహకారంతో నూతన భవనంను నిర్మించేందుకు క ృషి చేస్తానన్నారు. నిస్పక్షపాతంగా సొసైటీ అధ్యక్షునిగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎప్పటికి మాధవరం రామిరెడ్డి కుటుంబానికి మరియు నరవ రామాకాంత్ రెడ్డి కి రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తాలూకా ఇంచార్జ్ లక్ష్మన్న, కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, యువనేత సురేష్ నాయుడు, బాబురావ్, టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున,జనసేన మండల అధ్యక్షుడు గణేష్, గోపాల్ రెడ్డి, బొగ్గుల తిక్కన, నరసన్న, తలారి అంజి, మొట్రూ ఈరన్న, మొట్రూ రామాంజినేయులు, బీజేపీ మండల నాయకురాలు మేరీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్ణీత గడువులోగా ఫిర్యాదులకు పరిష్కారం





## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యలను నిరీ?త గడువులోగా సంత ృప్తి స్థాయిలో పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అంతకన్నా ముందు గార్గేయపురం డంప్ యార్డుల్లో ఘన వ్యర్థాలతో 15 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్లాంట్ నిర్మాణ ప్రక్రియపై జపాన్ దేశానికి చెందిన నిపుణులతో కమిషనర్ చర్చించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, డిఈఈ గంగాధర్, క్రిష?లత, ఏఈ వైష?వి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని...**

1. శ్రీరామ రెసిడెన్సీ ఓనర్స్ అసోసియేషన్ ప్లాట్‌లకు సంబంధించిన ఓపెన్ స్పేస్ చార్జీలు, హౌస్ ట్యాక్స్ లలో అవకతవకలు పరిష్కరించాలని క్రిష?ప్ప, అశోక్ కుమార్ విన్నవించారు. 2. టిడ్కో ఇల్లు (కనార్కే అయినది) లో బాత్‌రూమ్ ఫిట్టింగ్స్, డోర్ ఇన్‌స్టాలేషన్ పూర్తి చేయలేదని వెంటనే పనులు పూర్తి చేయాలని %వీ%. రమణమ్మ విన్నవించారు.

3. బ ృందావన్ నగర్, రాజేశ్వరినగర్ ప్రాంతాల్లో 92 ప్లాట్లకు 60 అడుగుల రోడ్డు పూర్తి కాలేదని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని కే.యస్. మూర్తి, విజయ్ ఫిర్యాదు చేశారు. 4. జోహరాపురం ఇండిరమ్మ కాలనీ వాటర్ పైప్‌లైన్ కనెక్షన్ సాంక్షన్ అయింది.

కానీ పొరుగు వాళ్ళు మునిసిపల్ ప్రదేశం ఆక్రమించడంతో పైప్‌లైన్ వర్క్ ఆగిపోయింది. అడ్డంకులు తొలగించి వెంటనే నీటి కనెక్షన్ కల్పించాలని హబీబ్ ఖాన్ ఫిర్యాదు చేశారు.

# మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ గుర్తింపు రద్దు చేయాలి...

**కళాశాల తరగతుల నిర్వహించని యాజమాన్యం..**
**ఎటువంటి ఫ్యాకల్టీ లేకుండా ఓన్లీ ప్రిన్సిపాల్ తో కళాశాల నడుపుతున్న వైనం...**
**ఎటువంటి జీతాలు ఇవ్వనవసరం లేదు స్టూడెంట్స్ కట్టే ఫీజు వారి ఖాతాలోకి..**
**కళాశాలలో చక్ర కోచింగ్ సెంటర్ నడుపుతున్న యాజమాన్యం..**



ప్రొద్దుటూరు ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రొద్దుటూరు పట్టణంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ సంజయ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ పట్టణంలోని గీతాశ్రమం లో ఉన్న శ్రీ మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలో చక్ర కోచింగ్ సెంటర్ నడుపుతూ ఎటువంటి కళాశాల విద్యార్థులకు క్లాసులు నిర్వహించకుండా ఎటువంటి ఫ్యాకల్టీ లేకుండా ఓన్లీ ఒక్క ప్రిన్సిపల్ తో మాత్రమే కళాశాలని నిర్వహిస్తూ అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు చేర్చుకుంటూ లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు, సంవత్సరాలు గడిచినప్పటికీ ఒక ఆశ్రమం రూముల్లో కళాశాల ఏర్పాటు చేసుకొని ఇంతవరకు వరకు సొంత బిల్డింగ్ కట్టుకోకుండా వచ్చిన ఫీజులను కళాశాల డెవలప్మెంట్ ఉపయోగించకుండా వారి ఆదాయాన్ని పెంచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు, తక్షణమే ఈ కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియపరచి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....

# అన్నదాత పథకం రాని రైతులకు గ్రీవెన్సు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 20 వ తేదీ చివరి అవకాశం.

**సొంత పొలం కలిగి ఉండి,అర్హత కలిగి పథకం వర్తించని రైతులు మరల దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపిన ఎడిప మరియు యమ్ ఏ ఓ.**





ముద్దనూరు ఆగస్టు 18 పల్లె వెలుగు ముద్దనూరు మండలంలోని రైతు సోదరులకు తెలియచేయడం ఏమనగా అన్నదాత సుఖీ భవ పథకం వర్తించని రైతులు ఈ నెల 20 వ తేదీ లోపల సమీప రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి ధరఖాస్తు చేసుకోవాలి అని ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఏవో వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ కొంతమంది రైతులు బ్యాంకులో తమ ఆధార్ కార్డుకు లింకు లేకుండా యన్ పి సి ఐ ఇన్ యాక్టీవ్ లో ఉన్న రైతులు సంబంధిత రైతులు బ్యాంకు కు వెళ్లి యాక్టివేట్ చేయించుకోవాలి అని తెలిపారు.అలాగే పొలం ఉండి ,అర్హత కలిగి పథకం రాని రైతులు రైతు సేవా కేంద్రం లో సిబ్బందిని సంప్రదించి సంబంధిత పత్రాలు అందచేయాలి అన్నారు.ఈ నెల 20 వతేది లోపు రాని రైతులు రైతు సేవా కేంద్రంలో సిబ్బందికి తెలిపి గ్రీవెన్సు దరఖాస్తు చేసుకొని అర్హత కలిగిన రైతులు పథకం లబ్ది పొందాలి అని రైతులకు సూచించారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్.

## హెల్మెట్ ధరించకపోతే జరిమానా తప్పదు.



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ సూచనల మేరకు కర్నూలు పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ తెలిపారు. సోమవారం ఉదయం సి. క్యాంపు, బళ్ళారి చౌరస్తా, రాజ్ విహార్ పలు చోట్ల వాహనాల తనిఖీలు నిర్వహించారు.రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీఐ సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వ్యక్తులను ఆపి, అరగంటపాటు సమయం ఇచ్చి హెల్మెట్ లు తెచ్చుకున్న తర్వాతే రోజా పూవ్వు ఇచ్చి పంపించారు. హెల్మెట్ ధరించని 150 మంది పై జరిమనాలు విధించారు. అతి వేగం వల్లే హెల్మెట్ ధరించకపోవడం వలననే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయన్నారు.



# అకాల వర్షాలతో అన్నదాత ఆగం



సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 18 అకాలంగ వచ్చిన వర్షం అన్నదాతలను ఆగం ఆగం చేసింది ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేస్తున్న రైతన్నలకు అకాల వర్షం పిడుగు పాటుగా మారింది ఈ వర్షంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు చేతికి వచ్చే దశలో పంటలు అకాలవర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయి సి బెలగల్ మండలంలోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి పలు గ్రామాల రైతులు సాగు చేస్తున్న ఉల్లి పత్తి కంది పంటలు వర్షాల కారణంగా అన్నదాత రెక్కలకష్టం వర్షార్పణ మైంది. కొంతకాలంగా కురుస్తున్నవానలకు పైర్లన్నీ నీటమునిగి తీవ్రనష్టం కలిగింది. కనీసం పెట్టుబడులుకూడావచ్చే పరిస్థితిలేదని రైతన్నలుఆవేదనవ్యక్తం చేస్తున్నారు.ప్రభత్వంతము ఆదుకోవాలనివేడుకుంటున్నారు

# హెల్మెట్ దారణలో ప్రజల భాగస్వామ్యము.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి మంద జావళి ఆలోన్స్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా నేత ృత్వంలో నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను ప్రజల సహకారంతో, ప్రజలే ఇతరులకు వివరించే విధంగా వినూత్నంగా నిర్వహించారు. ఈ విధానం ద్వారా అవగాహన మరింత బలంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి చొచ్చుకెళ్లే అవకాశం కలిగింది. హెల్మెట్ ధారణ అనేది ఒక సాధారణ భద్రతా నియమం మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే అతి ముఖ్యమైన చర్య అని ఈ సందరరేగా అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తగిన విధంగా హెల్మెట్ ధరించి, తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "హెల్మెట్ ఒక ప్రాణాన్ని కాపాడుతుందిబీ ఆ ప్రాణం వెనక ఓ కుటుంబం ఉంటుందన్న బాధ్యతతో ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఇది ప్రజలకు భావోద్వేగపూరితంగా, సమాజపట్ల బాధ్యతను గుర్తు చేసేలా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొని విశేషంగా సందేశాన్ని వ్యాప్తి చేశారు.

# చర్చి నిర్మాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బీవీ

### చర్చి నిర్మాణానికి తనవంతుగా లక్ష యాభై వేలు అందిస్తానని హామీ

### ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

నందవరం పల్లె వెలుగు ఆగస్టు 18 నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న టీవీఎం చర్చిని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందరరేగా చర్చి నిర్మాణాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ముందుగా టీవీఎం చర్చి సంఘస్తులు ఎమ్మెల్యే బీవీకి ఘన స్వాగతం పలికి, సంఘ పెద్దలు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి చర్చికి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చర్చి నిర్మాణానికి తన వంతుగా లక్ష యాభై వేలు రూపాయలు ఇస్తానని తెలిపారు. అనంతరం చర్చిలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ ఖాసీం వలి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, చర్చి ఫాస్టర్ జాన్ మోజెస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, చర్చి సంఘ పెద్దలు, సంఘస్తులు, తదితరులు పాల్గొన్నారు.





# జూదం ఆడుతున్న 7 గురు అరెస్ట్



మైలవరం ఆగస్టు 18 పల్లె వెలుగు మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామం పాత చర్చికి సమీపంలో జూదం ఆడుతున్న 7 గురిని మైలవరం ఎస్సై శ్యామ్ సుందర్ రెడ్డి సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుండి 52 పేక ముక్కలు, 25,740/- రూపాయల నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు మైలవరం ఎస్సై శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయ జీర్ణోద్ధణ పనులు.





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తమడపల్లె గ్రామంలో మహానంది దేవస్థానానికి దత్తదేవాలయంగా ఉన్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి, ఆంజనేయస్వామివార్ల ఆలయ జీరో?ద్ధరణ పనుల సందరరేగా మూలమూర్తుల కలశ ఆవాహన, బాలాలయ ప్రవేశం వంటి పూజలు చేశారు. సోమవారం మహానంది దేవస్థానం ఏఈవో మధు, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, సుబ్బారెడ్డి, జడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, గ్రామ ఉపసర్పంచి ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకరఅవధాని,హనుమంతరాయశర్మలు వేదోక్తంగా పూజలు చేశారు. ముందుగా గణపతిపూజ, పుణ్యహవాచనం, కంకణధారణ, గణపతి, కాశీవిశ్వేశ్వరస్వామి, పార్వతీదేవి, ఆంజనేయస్వామివార్ల దేవతామూర్తులకు, గ్రామదేవతకు ప్రత్యేక అభిషేకం, అర్చన, ఉద్వాసన, కలశ ఆవాహన పూజలను బాల ఆలయంలో అర్చకులు తేళ్లపూరి నారాయణశర్మ, హేమలత దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం మాజీ చైర్మన్లు పాల మహేశ్వరరెడ్డి, కొమ్మా వేణుగోపాలరెడ్డి, మాజీ ఉపసర్పంచి కుమ్మరి శివయ్య, భక్తులు పాల్గొన్నారు.



# జగన్నాథగట్టు జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికి కృషి చేయండి

### - అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి
### - జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను కోరిన ఏపీయూడబ్ల్యూజే నేతలు
### - సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన కలెక్టర్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జగన్నాథగట్టు జర్నలిస్టుల స్థలాల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వెంకట సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ క్రిషా?రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ కుమార్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను కోరారు. సోమవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..



2009 లో జగన్నాథ గట్టుపైన జర్నలిస్టులకు ఎకరా రూ.4 లక్షల 15.44 ఎకరాలు మార్కెట్ విలువ ప్రకారం కర్నూలు జిల్లా జర్నలిస్ట్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ కి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో సొసైటీ నిర్వాహకులు 258 మంది జర్నలిస్టులకు 3.50 సెంట్ల ప్రకారం ప్లాట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే జర్నలిస్టుల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఏర్పాటు చేసుకోవడానికి లింక్ రోడ్లు, కాలువలు, మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. దీంతో ఇన్నేళ్లు గడిచినా ఇళ్ళు నిర్మించలేని పరిస్థితి ఉందన్నారు. ఇళ్ళు నిర్మించలేదని గతంలోనున్న కలెక్టర్ జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలను రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వడం, కలెక్టర్ ఆదేశాలపై హైకోర్టుకు వెళ్లడం, కోర్టు ఆదేశాలను కొట్టివేయడం జరిగిందన్నారు. అయినా ఆన్లైన్ లో జర్నలిస్టుల ఇంటి స్థలాలను మార్చి ప్రభుత్వ భూమిగా చేర్చడం జరిగిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించి జగన్నాథగట్టు జర్నలిస్టు స్థలాల్లో నివాసం ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే చాలా మంది కొత్తగా వచ్చిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవని, అందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన అన్ని పరిశీలించి తప్పకుండా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని చెప్పారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు సుధాకర్, రఫీ, అంజి పాల్గొన్నారు.

### రాష్ట్రంలోనే డెలివరీలో ఎమ్మిగనూరు మొదటి స్థానం

### తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా.. మంచిని ముందుకు తీసుకెళ్లాలి

### ఓటీ పరికరాల భద్రత కోసమే గదికి తాళం

### ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి






ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 18 ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మంచి వైద్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో హెచ్ డిబి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రస్తుతం ఓటి (ఆపరేషన్ థియేటర్) ఓల్డ్ బ్లాక్ లోనే కొనసాగుతున్నాయని, కొత్త బ్లాక్ లో ఉన్న పరికరాల భద్రత కోసం సిబ్బంది గదికి తాళం వేశారని దీన్ని కొందరు ఆస్పత్రికి తాళం వేశారని తప్పుడు ప్రకటనలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నిన్నటి రోజు (ఆదివారం) నాడు ఆస్పత్రిలో ఏడు డెలివరీ, ముగ్గురికి ఎం.ఎల్.సీ (మెడికల్ లీగల్ కేసు), ఓపి 79 మందికి సేవలందించారని, అలాగే ఒక పోస్టుమార్టం కూడా చేశారని వివరించారు. తప్పుడు ప్రకటన ద్వారా ఆస్పత్రి ప్రతిష్ట దెబ్బ తింటుందని, వాస్తవాలు తెలుసుకొని చూపించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇక్కడి వైద్యులు మంచి సేవలు అందిస్తున్నారని, ఇంకా కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడం జరిగింది తెలిపారు. గత కాంట్రాక్టర్ ఆసుపత్రిలో ఓపి గది కట్టకుండా నిర్మాణం చేసి వెళ్లిపోయారని కూటమి ప్రభుత్వం వచ్చాక తాను ఓపి గది ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మరోపక్క ఇక్కడకు ఫిజీషియన్ వైద్యులను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ యూనిట్ కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సిబ్బందిని పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా ప్రజలకు మంచి జరిగే విషయాలు కూడా ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



# బంగారు గొలుసు చోరీ కేసులో నిందితులు అరెస్ట్

### బంగారు గొలుసును స్వాధీనం

### విక్రమ్ సింహ, నాల్గవ పట్టణ సిఐ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరం, నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారు గొలుసు చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, గొలుసు స్వాదీనం చేసుకున్న ఘటన జరిగింది. ఈ మేరకు సోమవారం సిఐ విక్రమ్ సింహ తెలిపిన వివరాలు... కర్నూలు కొత్తబస్టాండ్ ఆత్మకూరు ప్లాట్‌ఫాం వద్ద ఈ నెల 13వ తేదీన బంగారు గొలుసు చోరీ జరిగింది. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి దొంగిలించిన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారిలో...షేక్ ఖాజా బీ (40), షేక్ ఫరీదా (34), వడ్డేగేరి, కర్నూలు టౌన్ నివాసులు, అక్కాచెల్లెలు ఉన్నారు. వీరు ఈ నెల 13న జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ మండలానికి చెందిన పాగిడాల విమలమ్మ (58) అనే మహిళ కర్నూలు కొత్త బస్టాండ్ నుండి ఆత్మకూరు బస్సు ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా, ఆమె చేతి బ్యాగ్‌లో ఉన్న చిన్న పర్స్ ను చోరీ చేశారు. ఆ పర్స్‌లో సుమారు నాలుగు తులాలు, రూ. 3,20,000 లక్షలు విలువ కలిగిన బంగారు గొలుసు ఉన్నట్లు పేర్కొన్నారు. బాధితురాలి పిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 16వ తేదీన కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసులో జరిపిన విచారణలో భాగంగా ఎస్.పి.డి.ఓ కర్నూలు ఆదేశాల మేరకు, ఎస్సై మోహన్ కిశోర్ రెడ్డి, మహిళా ఎఎస్సైలు క్రైమ్ పార్టీ సిబ్బందితో కలిసి ఈ నెల 17వ తేదీన రాబడిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా కర్నూలు కొత్త బస్టాండ్ వద్ద నిఘా ఉంచామని పేర్కొన్నారు. నిఘాలో ఇద్దరు మహిళలను అనుమానాస్పదంగా పట్టుకున్నామన్నారు. వారిని చేసిన విచారణలో వారు నిందితులు బంగారు గొలుసును దొంగిలించిన విషయాన్ని అంగీకరించగా, వారి వద్ద నుండి సుమారు 4 తులాలు, రూ. 3,20,000 లక్షలు విలువ కలిగిన బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించడం జరిగిందని అన్నారు. ప్రజలకు సిఐ విక్రమ్ సింహ విజ్ఞప్తి : ప్రజలు బహిరంగ ప్రదేశాలలో, ముఖ్యంగా బస్టాండ్లు, రైలు స్టేషన్లలో జాగ్రత్తలు తీసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.



## గడివేముల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా దేశం సత్యనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం..

నంద్యాల జిల్లా గడివేముల మండలం ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా గడివేముల టిడిపి నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు శివారెడ్డి, యుగంధర్ రెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ ఎన్. రామాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మేడం మాట్లాడుతూ గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి పాటుపడాలని, సహకార సంఘం నుంచి రైతులకు కావలసిన ఎరువులను అందించడంతో కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందని రైతుల యొక్క నమ్మకం ఎందుకంటే అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి బాటలో తీసుకుపోయే విధంగా చేపడుతున్నారని ఆమె తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ అనే పథకాన్ని సూపర్ సిక్స్ భాగంగా పూర్తి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని కూడా ఆగస్టు 15న ప్రారంభమైన ఈ పథకము మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె ఈ సందరరేగా తెలియజేశారు. గడివేముల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్లు గా నియమితులైన దేశం సత్యనారాయణరెడ్డి , మాట్లాడుతూ సహకార సంఘానికి సంబంధించిన రైతులకు మరియు మన ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నాకు ఇంత అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరము సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో తీసుకువెళ్లి రైతులకు అన్ని విధాల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం పిఎసిఎస్ మెంబర్లు గా నియమితులైన వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సొసైటీల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి మీయొక్క ఎరువుల కొరత లేకుండా చూసేందుకు సహకరిస్తామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో గడివేముల సర్పంచ్ రమణమ్మ, సీఈవో ఆదినారాయణ నంద్యాల కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ హుస్సేన్ భాష, పోలూరు సీఈఓ కే. వీరభద్రుడు, మండల టిడిపి నాయకులు రఫీక్, ఒడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి. దేశం నరేంద్రారెడ్డి శివనాగిరెడ్డి, ఆలీ భాష, ఎంపీడీవో వాసుదేవగుప్త, ఏవో పవన్ కుమార్, సహకార సంఘ సిబ్బంది రాజశేఖర్, సంగీతరావు, హరి, గ్రామ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# తెలియకుండానే నాపై శత్రుత్వం పెంచుకున్నారు...

**ఆవేదనతో నరవ రమాకాంత్ రెడ్డి...**

**- పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పనిచేద్దాం- నరవ.**

**- నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా...**

( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 18 :- మండలంలోని ప్రజలు మరియు టీడీపీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త కూడా క్షేమంగా ఉండాలని అహర్నిశలు కోరుకుంటూ ఉండే నాకు తెలియకుండానే శత్రువులు తయారవుతున్నారని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ఆవేదన చెందారు. తన పైన చాడీలు చెప్తున్నా వారికీ, తనను విమర్శించే వారికీ తానెప్పుడూ ఎలాంటి నష్టం చేయలేదని, కానీ తనపై ఇంత శత్రుత్వం ఎందుకు పెంచుకున్నారో తెలియడం లేదని, కేవలం అది తన కర్మ గా భావిస్తాని సోమవారం పెద్దకడుబురులో నిర్వహించిన సొసైటీ అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నరవ రమాకాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన చెందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను నా రాజకీయ అనుభవంలో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన, ఎవ్వరికి ఎంత మేలు చేసిన ఎవ్వరి దగ్గర కూడా ఏ ఒక్క రూపాయి కూడా ఆశించలేదని తెలియజేసారు. నేను రాజకీయాలు చేసే అవసరం లేదు, నా రాజకీయ జీవిత భవిష్యత్ లో అనుభవించాల్సినవన్నీ అనుభవించాను, కేవలం నమ్ముకున్న కార్యకర్తల భవిష్యత్ కోసమే రాజకీయంలో ఉన్నానని ఆయన పేర్కొన్నారు. 2024ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధిష్టానం మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రాఘవేంద్ర రెడ్డి ని ప్రకటిస్తే, ఆరోజు పార్టీ అధిష్టానం నిర?యం మేరకు రాఘవేంద్ర రెడ్డి కి మద్దతుగా మండలంలో పనిచేయడం జరిగిందన్నారు. కానీ డబ్బుల కోసం నరవ అమ్ముడు పోయాడని పలువురు చేసిన తప్పుడు ప్రచారంపై ఇప్పటికి బాధపడుతున్నట్టు తన ఆవేదన వెళ్ళగక్కారు. ఏ నాయకుడి దగ్గర ఒక్క పైసా కూడా తీసుకున్న పాపానాపోలేదని, కేవలం వచ్చిన తప్పుడు ప్రచారంతోనే నన్ను శత్రువుగా చూస్తున్నారని వెల్లడించారు. టీడీపీ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మండలంలో పార్టీ ఉనికి కోసం, కార్యకర్తల బాగోగుల కోసం ఎంతగానో శ్రమించిన వ్యక్తి తాను అని కార్యకర్తల ముందు చెప్పుకొచ్చారు. రమాకాంత్ రెడ్డి పలానా తప్పు చేసాడు అని, నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా వెనుకాడబోనని సమావేశంలో వాపోయారు. కష్టపడి పనిచేస్తే భవిష్యత్ లో ప్రతి ఒక్కరికి మేలుజరుగుతుందన్నారు. టీడీపీ కుటుంబంలా అందరం కలిసిమెలిసి ఉండి పార్టీ కోసం ప్రజల, కోసం సేవ చేయడానికి పోరాటం చేద్దామని పిలునిచ్చారు. కేవలం ఎవరో చెప్పిన కల్లిబొల్లి మాటలు విని మండలంలో చేపడుతున్నటి వంటి ర్యాలీ కార్యక్రమానికి గాని, మరేఇతర కార్యక్రమానికి టీడీపీ కార్యకర్తలు సంతోషంగా కదిలి రావడానికి వెనుకంజ వేస్తున్నారని, పదవులు రాలేదని కార్యకర్తలు ఆవేదన చెందకండి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా భాద్యతగా, నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి తో ఈ సభా కార్యక్రమంలో చెప్పుకొచ్చారు...



## ఘనంగా బురదగొట్టు ఈరన్న స్వామి పండుగ మహోత్సవం.

**- పెద్దకడుబూరులో బురదగొట్టు చిన్న ఈరన్న పెద్ద ఈరన్న స్వాములకు భక్తులు ప్రత్యేక పూజలు.**





( పల్లె వెలుగు న్యూస్ ) ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు ఆగస్టు 18 :- శ్రావణమాస వారాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్ద కడుబూరు గ్రామంలోని బురదగొట్టు కొండలో వెలసిన శ్రీ శ్రీ చిన్న ఈరన్న, పెద్ద ఈరన్న స్వాములకు ఆలయ ధర్మకర్తలు మరియు భక్తాదులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా ఈ పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ శ్రావణమాసంలో కూడా 5వ చివరి సోమవారం బురదగొట్టు ఈరన్న స్వాములకు అశేష భక్తుల సమూహంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టినట్టు వెల్లడించారు. ఆనవాయితిగానే బురదగొట్టు ఈరన్న స్వాములకు నూతన వస్త్రాలు, టెంకాయలు, పూలమాలలు తీసుకొని బ్యాండు మేళాలతో ఆలయ పెద్దలు మరియు భక్తులు గ్రామంలో నుండి బయలుదేరి గ్రామ శివారులోని బురదగొట్టు కొండను చేరుకొని స్వాములకు దూపదీప నైవేద్యములు సమర్పించి ఘనంగా పూజ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పూజా కార్యక్రమానికి వచ్చిన భక్తాదుల కోసం దేవాలయం దగ్గర మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన మహా ప్రసాదాన్ని స్వీకరించి స్వాముల వారి ఆశీర్వచనలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆర్ శివరామిరెడ్డి, పూజారి బసవరాజు స్వామి, సభ్యులు విజ్జి స్వామి, గోవిందరెడ్డి, సురేష్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, నీలకంఠ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బసిరెడ్డి, మల్లికార్జున, గురు స్వామి, సూరి, హరి, రామయ్య, నరేష్, శివ, వెంకటేష్, అరవింద్ మరియు తదితరులు పాల్గొన్నారు...



## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ పాపన్న: నీలం మధు ముదిరాజ్...

**గోల్కొండ ఖిల్లాపై తెలంగాణ పౌరుషాని చాటిన ధీరుడు సర్దార్ పాపన్న.**




పటాన్ చెరువు ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి: పీడిత ప్రజల పక్షాన నిలిచి దళిత, బహుజన వర్గాలకు అండగా నిలబడి బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం సర్దార్ పాపన్న జయంతి పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడిగా జన్మించి రాజుల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు.జమీందార్లు, పెత్తందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు, ధనిక వర్గాలకు వ్యతిరేకంగా తిరుగుబావుటా ఎగరేసి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఆ మహనీయుల ఉద్యమ సూర్తేని అలవర్చుకుని భవిష్యత్తులో మన హక్కుల సాధనకు క ృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన స్ఫూర్తిదాయకం :జిల్లా కలెక్టర్

**దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడి ఘనంగా జయంతి వేడుక**



భూపాలపల్లి ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి: సామాజిక న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం సూర్తేదాయకమని జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు,అధికారులు,గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు.దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17 వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు.గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 మంది నుండి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. ప్రజలలో సమానత్వం, ధైర్యం, దేశభక్తిని పెంపొందించేలా క ృషి చేసిన పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.నిజాం పాలకులకు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి క ృషి చేశారని, అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన శుభాశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ గౌడ్,వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**విద్యార్థి కీ కాలు విరిగి 15 రోజులు కావుస్తున్న పట్టించుకోని స్కూల్ యాజమాన్యం**

**డిప్యూటీ డిఈఓ కీ వినతిపత్రం అందచేసిన- ఆర్ యూఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ నాయకులు**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 18 ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, స్కూల్ ని సిజ్ చేయాలి ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది డిప్యూటీ డిఈఓ వెంకటరామిరెడ్డి కీ వినతిపత్రం అందచేసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ లో గత 15 రోజులు క్రితం ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి కింద పడి కాలు యొక్క ఎముకలు విరగడం జరిగింది, స్కూల్ యాజమాన్యం తండ్రి కీ కాల్ చేసి మీ అబ్బాయ్ కింద పడినాడు అని తీసుకెళ్లండి అని అయన స్కూల్ కీ రావడానికి దాదాపు 40 నిముషాలు పడుతుంది మీరు హాస్పిటల్ తీసుకెళ్లండి అని చెప్పగా అప్పటి వరకు విద్యార్థి ని స్కూల్ లోనే పెట్టి తండ్రి వచ్చిన తరువాత స్వయంగా విద్యార్థి తండ్రి ఆసుపత్రి తీసుకెళ్లగా డాక్టర్స్ విద్యార్థి కాలు మూడు ముక్కలు విరిగింది అని కర్నూలు తీసుకెళ్లండి అని చెప్పగా అక్కడ కూడా విద్యార్థి చిన్న వయసు అని ఆపరేషన్ చేస్తే చాలా ఖర్చు అవుతుంది అని డాక్టర్స్ తెలిపారు. దీంతో చేసిదే ఏమి లేక చివరికి నాటు కట్టు ద్వారా చికిత్స అందిస్తున్నారు ఈ విషయం పై స్కూల్ యాజమాన్యం ని సంప్రదించగా మాకు ఎటువంటి సంబంధం లేదు అని వారు నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడం జరిగింది. విద్యార్థి చికిత్స కు లక్షలు కూడుకున్న పని అని విద్యార్థి తండ్రి తీవ్ర మనోవేదన కు గురయ్యాడు. చేసేది ఏమి లేక చివరికి విద్యార్థి తండ్రి విద్యార్థి సంఘా లైన మా దగ్గరకు సంప్రదించండ జరిగింది అని కానీ విద్యార్థి సంఘాలు కూడా స్కూల్ యాజమాన్యం కీ కాల్ చేయగా వారు నిర్లక్ష్యం గా సమాధానం ఇస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం సానుకూలంగా స్పందించినా డిప్యూటీ డిఈఓ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటానని వారు తెలిపారు

## కోటగుళ్లలో ఘనంగా నందీశ్వరుని 2వ వార్షికోత్సవం

**గణపేశ్వరునికి నందీశ్వరుడి కి రుద్రాభిషేకం**

**స్వామివారికి బిల్వార్చన**

**శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో**

**భారీగా తరలివచ్చిన భక్తులు**



భూపాలపల్లి ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ మాసం చివరి సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ లు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. 2023 ఆగస్టు 18 న నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వర్యంలో నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందరరేగా సోమవారం రెండవ వార్షికోత్సవం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ సందరరేగా నందీశ్వరుని కి గణపేశ్వరునికి రుద్రాభిషేకం త్రివేణి సంగమం జలాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి నందీశ్వరుని వార్షికోత్సవంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. ఆలయంలో నందీశ్వరుని ప్రతిష్టించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది.



## బాధితులు నిర్భయంగా తమ సమస్యలు తెలపాలి



భూపాలపల్లి ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి: బాధితులు నిరరేయంగా, స్వేఛగా తమ సమస్యలను పోలీసులకు తెలపాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 18 మంది నుంచి పిర్యాదులు స్వీకరించి, పలువురు బాధితులతో మాట్లాడి, వారి సమస్యలు విని అక్కడికక్కడే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## మూడో ముంబై వచ్చేస్తోంది!

మహారాష్ట్ర ఆర్థికాభివ ృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ముంబై నగరానికి దీటుగా 'థర్డ్ ముంబై' (మూడో ముంబై) పేరుతో రాయ్‌గఢ్ జిల్లాలో ఒక కొత్త నగరాన్ని అభివ ృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం ప్రకటించారు. ఈ బ ృహత్తర ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కొత్త నగర నిర్మాణం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో జరగనుందని ఫడ్నవీస్ స్పష్టం చేశారు.

## వాగులను తలపిస్తున్న ప్రధాన రహదారులు



పల్లె వెలుగు, వెలుగోడు మండలంలోని రేగడ గూడూరు గ్రామంలో రేగడ గూడూరు నుండి వాడాల, మద్దూరు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు వాగులను తలపిస్తున్నాయి. గత వారం నుండి కురుస్తున్న వర్షాలకు నీరు సైడు కాలువలు మూసుకొని పోవడం వలన నీరు రోడ్లపై వాగులు లాగ ప్రవహిస్తున్నాయి. నిత్యం విద్యార్థులు, వ్యవసాయదారులు, కూలి దారులు, చిరు వ్యాపారస్తులు, వాహనదారులతో రద్దీగా ఉండే ఈ రహదారిలో ఎక్కడ గుంతలు ఉన్నాయి, ఎక్కడ సైడ్ కాలువలు ఉన్నాయి తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దురద ృష్టవశాత్తు ఏవైనా ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు సైడ్ కాలువలకు నీరు పోయే విధంగా మరియు రహదారులు కనిపించే విధంగా సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



భూపాలపల్లి ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం చివరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వరునికి పూలమాలలు సమర్పించి వార్షికోత్సవం సందరరేగా పూజ లు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సిఐ నరేష్ కుమార్ ను కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# మొట్టమొదటి బహుజన వీరుడు పాపన్న గౌడ్..

**- గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి..**
**- ఆయన పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి..**
**- పాపన్న గౌడ్ ను కొనియాడిన వక్తలు..**
**- భూపాలపల్లిలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..**



**జయశంకర్ భూపాలపల్లి:** మొట్టమొదటి బహుజన వీరుడు గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ గౌడ సంఘం జిల్లాకమిటి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పట్టణంలో పాపన్న గౌడ్ డిజే పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణాలో అప్పటి పాలకులు, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగుల జెండాను ఎగురవేయాలని నిర?యించి ఆ దిశగా పాపన్న గౌడ్ ప్రస్థానం ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం గాని, ఆర్థికబలం గాని, అధికారం గాని ఏమి లేకున్నా, గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడని చెప్పారు. పాపన్న తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో పెంచుకుని పోరాటాలు కొనసాగించాడని తెలిపారు. 1687 నుండి 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి, ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడడం జరిగిందని, పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ తీరాలకు వెళ్లాడని తెలియజేశారు. ఒక సామాన్య వ్యక్తి శత ృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనమని, సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడని తెలిపారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించడం జరిగిందన్నారు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నేనని గుర్తు చేశారు. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసని, అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడని, పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడని తెలిపారు. అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవారని, తాటి కొండలో చెక్ డ్యాం కూడా నిర్మించాడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి కంకటి రాజవీరు, జిల్లా నాయకులు ముంజాల రవీందర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి గౌడ్, వేణు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**- పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై అధికారుల నిర్లక్ష్యం..**

**- తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్..** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలపై స్థానిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకల కార్యక్రమం తూతూ మంత్రంగా కొనసాగించి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అధికారికంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని బహుజన సంఘాల నేతలను ఆహ్వానించి ప్రత్యేకంగా నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడాల్సి ఉండగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, పాపన్న గౌడ్ ను అవమాన పరిచేలా వ్యవహరించారని, దీనికి జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని మండిపడ్డారు. అధికారుల తీరు పట్ల తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, వివిధ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును ఈ సందరరేగా వారు ఖండించారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నేతలతో పాటు వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## చీర్యాలలో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




**ఆగస్ట్ 18.కీసర పల్లె వెలుగు దినపత్రిక.** కీసర మండలం చీర్యాలలో గాంధీ విగ్రహం వద్ద సర్దార్ పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం వనందాస్ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం క ృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటసూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సభ్యులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**చారగొండ ఆగస్టు18 (పల్లె వెలుగు దినపత్రిక)** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో %ఖ=ఖ% ఫంక్షన్ హాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ గారు మర్రి జనార్దన్ రెడ్డి గారు ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దు మేమున్నామని భరోసా ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంతమంది పోయిన ఏం కాదు మన పార్టీ బలంగా ఉంది రాబోయే కాలంలో మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మనం అధికారంలోకి వస్తాం కార్యకర్తలు కానీ నాయకులు గాని ఎవరు ఇబ్బంది పడొద్దు ఏ ఇబ్బంది వచ్చినా ఏ కష్టం వచ్చినా మేము మీ ముందుంటాం రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుస్తారు కలిసికట్టుగా అందరం కలిసి స్థానిక ఎలక్షన్లో మన అభ్యర్థులను గెలిపించుకుందాం ఎవరు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉందామని ఈ సందరరేగా తెలియజేశారు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాజీ సర్పంచ్ యాతం శ్రీను మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్ కమలాకర్ రావు సలీం గజ్జ యాదయ్య జంగయ్య రమేష్ జగపతి తిరుపతయ్య శ్రీరాములు చండీశ్వర్ గౌడు బిక్షపతి రియాజు శేఖర్ రామస్వామి రామక ృష? ప్రశాంత్ పాల్గొన్నారు..

## యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలి :మంత్రి తుమ్మల







**భూపాలపల్లి ఆగస్టు 18 పల్లె వెలుగు ప్రతినిధి:** యూరియా అమ్మకాలపై నిరంతర పర్యవేక్షణ జరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సీఎస్ రామ క ృషా?రావు, కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ డా గోపి లతో కలిసి యూరియా అమ్మకాలు, సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు, ఎస్పిలు, వ్యవసాయ అధికారులతో వీడియా కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయానికి కాకుండా ఇతర రంగాలకు యూరియా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజన్ ముందుగా ప్రారంభం కావడంతో పాటు అన్ని రకాల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగి యూరియా అమ్మకాలు అధికంగా జరిగాయని తెలిపారు. మన రాష్ట్రానికి రావాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా తక్కువ వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ఎన్ని ఎకరాల్లో వరి సాగు జరిగింది, వ్యవసాయ అధికారులకు సంపూర?మైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు ఏర్పాటు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరగాలని సూచించారు. ప్రయివేటు డీలర్లు, మార్క్ ఫెడ్, సహకార సంఘాల దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో యూరియా సరఫరా, ఇతర ఎరువులకు సంబంధించిన నివేదికలు పంపించాలన్నారు. జిల్లాలో యూరియా , ఇతర ఎరువుల సరఫరా గురించి ఏ రోజు కా రోజు తెలుసుకోవాలని తెలిపారు.గతః సంవత్సరంతో పోలిస్తే ఈ రోజు వరకు లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను ఎక్కువగా సరఫరా చేశామన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రతి రోజు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జిల్లాలో, మండలాల వారిగా ఉన్న యూరియా స్టాక్స్ గురించి పూర్తి నివేదిక ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే మండలాలకు యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. రాబోయే 45 రోజులు వ్యవసాయ శాఖ అధికారులు పంట సాగు కాలం నుండి ఎంత యూరియా అవసరమో జిల్లా కలెక్టర్ కు తెలుపాలని సూచించారు. ప్రతి రోజు జిల్లాకు వచ్చే స్టాక్ వివరాలు కచ్చితంగా తెలపాలని, పంట సాగు ఆధారంగా యూరియా వినియోగించే విధముగా అవగహన కల్పించాలని స్పష్టం చేశారు.ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఎక్కువ మొత్తంలో యూరియా సరఫరా చేశామని, యూరియా పంపిణీలో కలెక్టర్లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. యూరియా వాడకం గురించి సైంటిస్టుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ టీములను ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ టీములు ఆకస్మికంగా రిటైల్ షాపులు తనికీలు చేపట్టాలని తెలిపారు.

రైతులకు చెందాల్సిన యూరియా బ్లాక్ చేస్తే అలాంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల జాబితా తయారు చేసుకుని పరిశ్రమలను ఆకస్మిక తనికి చేపట్టాలని తెలిపారు. పరిశ్రమలకు యూరియా సరఫరా చేసే రిటైల్ డీలర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.గవర్నెట్ ఆఫ్ ఇండియా వెబ్సైట్ లో గత నెలలో జిల్లాలో టాప్ 20లో ఎక్కువ మొత్తం యూరియా కొనుగోలు చేసిన రైతులు గుర్తించి అతని భూమి వివరాలు గుర్తించాలని, దుర్వినియోగం కాకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిని గుర్తించి పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు.యూరియా ఎక్కువ అవసరం ఉన్న చోట నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రోన్లు, బయో ఎరువులు వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువులు లభ్యతపై రైతులకు సంపూర?మైన సమాచారం అందించాలని వివరించారు.మీడియాకు సైతం పూర్తి సమాచారం అందించాలన్నారు. వచ్చే నాలుగు రోజులలో ఇతర దేశాల నుండి యూరియా మన దేశానికి రాబోతుందని, సమస్య తీరిపోతుందని రైతులు ఆందోళన పడొద్దని అన్నారు. సరిహద్దు జిల్లాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద తనికీలు చేపట్టాలని స్పష్టం చేశారు. కాలం ముందుగానే రావడం, రాష్ట్రంలో వర్షాలు మొదలైనాయి.ఇతర దేశాల నుండి మనకు యూరియా రావలసి ఉండగా సమయానికి మనకు అందుబాటులోకి రాలేదని, ఆగస్టులో ఒక్కసారిగా యూరియా రైతులకు అవసరం పడిందని, యూరియా రేటు తక్కువగా ఉన్నందున రైతులు యూరియాను ఎక్కువగా వినియోగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులు కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, 9 రోజులలో 9వేల కోట్లు రైతు భరోసా, రుణమాఫీ చేశామని దీని వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, యూరియా కొరత వస్తే రైతులు ఇబ్బంది పడతారని, తద్వారా ఇబ్బందులు వస్తాయని తెలిపారు.రాబోయే 10 రోజులు జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వం ఎన్ని పథకాలు అమలు చేసిన యూరియా కొరత వస్తే చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు క్యూ లైన్ల లో నిలబడే జిల్లాలలో కలెక్టర్లు యూరియాకు సంబంధించిన నివేదిక పరిశీలించాలని స్పష్టం చేశారు.తనికీలు చేపట్టాలి, ఫ్రైవేటు డీలర్లు దగ్గర స్టాక్ పరిశీలించాలి, కలెక్టర్లు అడ్వాన్స్ గా ప్రణాళికలు చేసుకొని యూరియా కొరత రాకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ఏ పంటకు ఎంత యూరియా అవసరమో కనుక్కొని యూరియా కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో యూరియా లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తనకు మండల వారిగా స్టాకు వివరాలపై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సహకార సంగం, మార్క్ ఫెడ్, ప్రైవేటు డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడితే పోలీస్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలతో అధికంగా విక్రయించిన దుకాణాల జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతరాష్ట్ర సరిహద్దు కాళేశ్వరం వద్ద పటిష్ట పర్యవేక్షణ చేయాలని యూరియా ఇతర రాష్ట్రాల కు తరలించకుండా పటిష్టమైన తనికీలు చేయాలని తెలిపారు. రైతులు ఆధుర్తా పడొద్దని సరిపోను నిల్వలున్నాయని తెలిపారు. అవసరం మేరకు తీసుకోవాలని, ముందస్తుగా తీసుకుని నిల్వ పెట్టుకోవడం వల్ల కొరత వచ్చే ఆవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న చారకొండ మండలం గోకారం గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ



**చారకొండ ఆగస్టు18 పల్లె వెలుగు దినపత్రిక** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో క ృషి చేశాడని, ఆయన సేవలు చిరస్మరణీయమని, టీపీసీసీ సభ్యులు రాష్ట్ర గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం చారకొండ మండలం గోకారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సర్వాయి పాపన్న చిత్రపటాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందరరేగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పీడీత, బడుగు, బలహీన వర్గాల వీరత్వానికి, ధీరత్వానికి సర్వాయి పాపన్న ప్రతీకగా నిలిచాడని, మూడు వందల సంవత్సరాల క్రితమే పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో క ృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు.

## ఫాస్టాగ్ వార్షిక పాస్‌కు భారీ డిమాండ్.. తొలిరోజే 1.4 లక్షల మంది కొనుగోలు




జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించే వాణిజ్యేతర వాహనదారుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఫాస్టాగ్ వార్షిక పాస్‌కు విపరీతమైన స్పందన వచ్చింది. తొలిరోజే సుమారు 1.4 లక్షల మంది వినియోగదారులు కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.దేశవ్యాప్తంగా 1,150కి పైగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల టోల్ ప్లాజాల్లో ఆగస్టు 15న ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అదే రోజు సాయంత్రం 7 గంటల వరకు సుమారు 1.4 లక్షల వాహనదారులు ఈ పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేశారు. 1.39 లక్షలకుపైగా లావాదేవీలు నమోదయ్యాయి. అదే సమయంలో రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌లో ఏకకాలంలో 20 నుంచి 25 వేల మంది వినియోగదార్లు లాగిన్ అవుతున్నట్లు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీనాూ×%) తెలిపింది. రూ.3 వేలతో ఫాస్టాగ్ టోల్‌పాస్ తీసుకునే కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు(ఏది ముందైతే అది) జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చు. ఇది వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలకు చెల్లుబాటు కాదు. 200 ట్రిప్పులు పూర్తయ్యాక మళ్లీ రూ.3 వేలతో యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఏడాదిలో ఎన్నిసార్లైనా చేసుకోవచ్చు. ఇప్పటికే ఫాస్టాగ్ ఉన్నవారు మళ్లీ కొత్త ఫాస్టాగ్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. పాత ఫాస్టాగ్‌తోనే టోల్‌పాస్ యాక్టివేట్ చేసుకోవచ్చు. రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా వెబ్‌సైట్లలో అందుబాటులో ఉన్న లింక్ ద్వారా ఈ వార్షిక పాస్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు.

# అమిత్ షాతో డీకే అరుణ భేటీ!

**పల్లె వెలుగు న్యూస్**తెలంగాణ బీజేపీ కీలక నేత, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ సోమవారంఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి పలువురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను బీజేపీ గూటికి తెచ్చేందుకు అరుణ ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షాతో ఆమె భేటీ అయినట్లు తెలుస్తోంది.



# షాద్‌నగర్‌లో గణేష్ ఉత్సవ ఫీస్-కోఆర్డినేషన్ మీటింగ్ విజయవంతం

**పల్లె వెలుగు దినపత్రిక ఆగస్టు 18** షాద్‌నగర్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు, ముస్లింల, పినాతుల్ నబి పండుగలు ఒకేసారి జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలు, సమన్వయంపై ఫీస్ కమిటీ సమావేశం పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అందే బాబయ్య, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బండారు రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, నాగిళ్ళ గోపాల్ గుప్త, మహేందర్ రెడ్డి, జామి, సయ్యద్ మసూద్, ఫైర్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

**ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ:** రెండు పండుగలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నది అందరి బాధ్యత.

గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్ పర్మిషన్లు తీసుకోవాలి. చిన్న విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి. నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ:** గణేష్ ఉత్సవాల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేశామని తెలిపారు. గత సంవత్సరం 434 గణేష్ మండపాలు ఏర్పాటు చేశారని, ఈసారి కూడా నమోదు ఆన్లైన్‌లో తప్పనిసరిగా చేయాలని అన్నారు. నిమజ్జనానికి బొబ్బిలి చెరువు, దూసకల్ చెరువు, బుచ్చిగూడ చెరువు గుర్తించామన్నారు. నాయకులు చేసిన సూచనలు:హరి భూషణ్ పటేల్ (బిజెపి) %--% బొబ్బిలి చెరువుకు వెళ్లే దారిని సరిచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఎంఐఎం నాయకుడు గౌస్ %--% హిందూ ముస్లింలు ఎల్లప్పుడూ కలిసి పండుగలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. జామి (సీనియర్ నాయకుడు) %--% శాంతి, స్నేహం, సోదరభావం కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. నాగిల్ల గోపాల్ గుప్తా %--% మండపాలలో విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఫైర్ ఆఫీసర్ పి. జగన్ %--% మండపాల్లో తడకలు వాడరాదు, రెండు వాటర్ డ్రమ్ములు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఆర్టీవో %--% నిమజ్జన వాహనాలకు డాక్యుమెంట్లు, ఫిట్నెస్ తప్పనిసరి అని తెలిపారు.

**అందే బాబయ్య (ఉత్సవ కమిటీ) మాట్లాడుతూ:** గణేష్ ఉత్సవం ప్రశాంతంగా జరిగితే, తరువాతి పండుగలు కూడా శాంతియుతంగా జరుగుతాయని అన్నారు. మండపాలలో భక్తి గీతాలు వినిపించాలి అని సూచించారు.

**బండారు రమేష్" (విశ్వహిందూ పరిషత్):** షాద్‌నగర్ శాంతికి నిలయమని, ఈనెల 27న గణేష్ చవితి జరుపుకుని, సెప్టెంబర్ 6న నిమజ్జనం నిర్వహించుకోవాలని తెలిపారు.

**అధికారుల హెల్ప్‌లైన్ నంబర్లు కూడా ప్రకటించారు:**

ఫైర్: 8712699462, 8712699463

విద్యుత్: 8712470170, 8712470171 చివరగా సమావేశంలో పాల్గొన్న కుల సంఘాలు, మత పెద్దలు, యువత అందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, పినాతుల్ నబి పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతిజ్ఞ చేశారు.




# విజయవంతంగా కొనసాగుతున్న 3వ విడత మెగా సర్జికల్ క్యాంప్...

## ఎమ్మెల్యే డా" చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట ఆగస్టు18 (పల్లె వెలుగు దినపత్రిక)** సర్జికల్ క్యాంపులో భాగంగా ఈరోజు 30 మందికి ఆపరేషన్లు చేయడం జరిగింది.. ఈ ఆగస్టు చివరివరకు మెగా సర్జికల్ క్యాంపు కొనసాగుతుంది అచ్చంపేట నల్లమల్ల ప్రాంత ప్రజలు ఇంకా ఎవరైనా పేర్లు నమోదు చేసుకొని వారు ఉంటే నమోదు చేసుకొని ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోగలరు...ఈరోజు నాటికి 230మందికి శాస్త్ర చికిత్సలు చేయడం జరిగింది.. యొక్క మెగా సర్జికల్ క్యాంపుకు విజయవంతంగా నిర్వహిస్తున్న సహకరిస్తున్న సూపర్డెంట్ డాక్టర్ ప్రభు,వనపర్తి డిఎంహెచ్వో శ్రీనివాస్,డి సి హెచ్ రామక ృష? , డా.శ్రీనివాసులు ,స్టాఫ్ నర్స్, థియేటర్ అసిస్టెంట్లు,గోవర్ధన్ , పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

# రామంతాపూర్ బాధిత కుటుంబాలకు..ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా..!!




**హైదరాబాద్ ఆగస్టు 18 (పల్లెవెలుగు దినపత్రిక):** రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మ ృతుల కుటుంబాలను ఆదుకునేందుకు పరిహారం ప్రకటించింది. మ ృతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. గాయపడ్డ వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు హామీ ఇచ్చింది. సోమవారం ఘటన జరిగిన కొద్ది గంటల్లో మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రకటన చేశారు. మ ృతులకు కుటుంబాలకు రూ. 5లక్షలు ఎక్స్ గ్రేషియా, గాయపడ్డ వారికి వైద్యం ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రామంతా ఘటన చాలా బాధాకరం.. చనిపోయినవారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఈ విషాద ఘటన జరగడం దురదద ృష్టకరం అన్నారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా కావడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై హైదరాబాద్ కలెక్టర్ ఆధ్వర్యంలో పూర్తి విచారణకు ఆదేశించినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రిపోర్టు వచ్చాక తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ లో కేబుల్ వైర్లపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశారు మంత్రి శ్రీధర్ బాబు.. కేబుల్ వైర్లు, కరెంట్ వైర్లు కలిసి ఉండటం వల్ల ప్రమాదాలకు ఎక్కువ అవకాశం ఉన్నందున స్పెషల్ డ్రైవ్ లో పరిష్కారానికి మార్గం వెతకాలని ఆదేశించారు.

# ఎడ్మ కిష్టారెడ్డి గారి 5వ వర్ధంతి సంస్మరణ దినోత్సవం

**వెల్దండ ఆగస్టు 18 వెల్దండ** మండల కేంద్రంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిషా?రెడ్డి వర్ధంతి సందరరేగా ఘనంగా వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎడ్మ కిష్టారెడ్డి5 వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్మ కిష్టారెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని వివరించారు. కార్యకర్తలు నిబంధనతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ మాజీ మాజీ జెడ్పిటిసి జంగయ్య మాజీ ఎంపీటీసీలు జ్యోతి నిరంజన్, మాజీ ఎంపిటిసి లింగం, హనుమంతు, వెల్దండ సింగల్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, వెల్దండ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, డీలర్ బిక్షపతి, మాడుగుల శంకర్, సత్యం, జంగిలి ప్రవీణ్, రవికుమార్, గెలువయ్య, వెంకటయ్య, దశరథం, యాదగిరి, శ్రీనివాస్ శేఖర్, అశోక్, రాజు, శివరాజ్, సైదులు, అనిల్ లక్ష్మయ్య, లక్ష్మయ్య, జంగిలి శ్రీనివాస్, వెంకటేష్, పెద్ద ఎత్తున వర్ధంతి సభలో కిష్టారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన



# మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 18, పల్లె వెలుగు** బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర? విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి బహుజన ప్రజల కోసం అహర్నిశలు క ృషి చేశారని తెలిపారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా క




ృషి చేయాలని తెలిపారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల



ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 18, పల్లె వెలుగు** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుందిళ్ల నరేందర్, సుందిళ్ల రాజమ్మ, సుందిళ్ల సులోచన లు తమ కుటుంబ పెద్ద పేరిట నస్పూర్ శివారులో గల భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సఫియా, అబ్దుల్ బి తాము ప్రభుత్వ జి.ఓ. 59 ప్రకారం తమ భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకుని, ప్రభుత్వ రుసుము చెల్లించామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పై ఆధారపడి రైతులు, మత్స్యకారులు జీవించేవారని, కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, తనని జిల్లాలోని కాసిపేట/ ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టడానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో సీఎంఆర్ చెక్కు మంజూరు

**వెల్దండ ఆగస్టు 18 పల్లెవెలుగు దినపత్రిక** ...వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి వసంత గారికి %జవీ=ఖీ% ద్వారా మంజూరైనా 25,500/-రూపాయల చెక్కు ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్ ఆధ్వర్యంలో వసంతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్,మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజు,బీఆర్ఎస్ నాయకులు మాడుగుల శంకర్, ప్రవీణ్, సత్యం,పోలే అశోక్,రవి, ఈడుదులపల్లి శ్రీనివాస్, వెంకట్,రామచంద్రయ్య,సంజీవ,రాజు,దాసు,జగన్, రామస్వామి,ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ట్యాంక్ బండ్ నాగనూల్ రోడ్డులో ఉన్న నాగనూలు చెరువుని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 పల్లె వెలుగు దినపత్రిక** భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ట్యాంక్ బండ్ మరియు నాగనూల్ రోడ్డులో ఉన్న నాగనులు చెరువుని పరిశీలించిన జిల్లా ఎస్పీ కైక్వాడ్ వైభవ్ రఘునాథ్...డి.ఎస్.పి, సీఐ,ఎస్ఐలు వీరు వెంట ఉన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి

**తలకొండపల్లి ఆగస్టు 18 (పల్లెవెలుగు దినపత్రిక)** రంగారెడ్డి జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో బీజేపీ మండలం అధ్యక్షుడు శ్రీ తిరుమణి రవి గౌడ్, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీ పద్మ అనిల్ ముదిరాజ్ గార్లు పాల్గొని, పాపన్న విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది. సామ్రాజ్యవాద కాంక్షతో మన ప్రజల్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను ఎదిరించి, బహుజన రాజ్యాన్ని స్థాపించి గోల్కొండ కోటనే ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు.

బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాదు.. పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు.

మొఘల్ పాలకుల అరాచకాలను తుదిముట్టించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి పోరాట పటిమ చరిత్రలో చిరస్మరణీయం, భవిష్యత్ తరాలకు సూర్తిదాయకం.

ఈ కార్యక్రమంలో సంగెం గ్రామస్తులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ నేతలు

**కల్వకుర్తి ఆగస్టు 18 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గంలోనిజాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామక ృష? డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజరైన బచ్చు రామక ృష?, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై. అక్కడినుండి బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందఠరేగా రామక ృష? మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛా వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందఠరేగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు క ృష?య్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ఆందోళనకు మద్దతు**

మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, క ృష? గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈస్ట్ హైదరాబాద్, ఐఎంఏ ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్.

### లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ సౌజన్యంతో



**ఆగస్టు 18 పల్లె వెలుగు దినపత్రిక** కాప్రా: లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఈసీఎల్ వారి ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్ ను ఏఎస్ రావు నగర్ పరిధిలో ఉన్న హెూటల్ కినారా గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను తెలంగాణ రాష్ట్రంలోని , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ సంయుక్తంగా లైవ్ వర్క్ షాప్ ను సోమవారం హెూటల్ ఆరంభించారు. ఈ వర్క్ షాప్ కు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైద్యులు అంతర్ద ృష్టి విద్యా చర్చలతో పాల్గొన్నారు. ఇందులోని లైవ్ దమాన్స్ట్రేషన్ స్టేషన్లో భాగంగా సంక్లిష్టమైన జీవక్రియల శస్త్ర చికిత్సల గురించి గ్యాస్ట్రిక్ బైపాస్ ల గురించి, లైవ్ దమాన్ స్టేషన్ తో బాటు ఆంటీ సీయోలిసిస్ హెర్నియా తదితర శస్త్ర గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిపుణుల సర్జికల్ టీము తదితర డాక్టర్ల మాట్లాడారు. ఈ అకాడమిక్ సెషన్ లో సింగల్ పోర్టు సర్జరీ మెటబాలిక్ సర్జరీ ట్రాన్సరల్ థైరాయిడమిక్రి ఐవి న్యూట్రిషన్ యాంటీ ఏజింగ్ ట్రీట్మెంట్, హార్ట్ బార్ చికిత్స విధానాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎస్ రాజకుమార్, డాక్టర్ కెఆర్ రావు, డాక్టర్ కే ఎల్ ధర్మేంద్ర, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనిరుద్ రాజకుమార్ ,డాక్టర్ శ్రేయ రాజ్ కుమార్,డాక్టర్ వాసుదేవరావు,డాక్టర్ రఘుపతి రెడ్డి, డాక్టర్ అశోక్, పాల్గొన్నారు. డాక్టర్ దుర్గాప్రసాద్ నేత ృత్వంలోని ఐఎంఏ వైద్యుల బ ృందం పాల్గొన్నారు ఈ సంఘటన ప్రపంచ స్థాయికిత్స నైపుణ్యం చికిత్సలు తదితరాల గురించి అభ్యాసం శ్రేష్టతకు అంకిత భావానికి ప్రతిభమిస్తుంది. ఈ వర్క్ షాప్ ప్రపంచ స్థాయి నైపుణ్యాలకు వేదికగా నిలిచింది.



# వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### - వారికి తక్షణమేనిత్యవసర వస్తువులు,ఆర్థిక సహాయం అందించాలిలి
### - మంగపేట పిఏసిఎస్ చైర్మనతోట రమేష్



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18( పల్లె వెలుగు న్యూస్)** మంగపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు కమలాపురం గ్రామంలో ఎర్రవాగు ఉగ్రరూపం దాల్చడంతో వాగు పక్కన ఉన్న ఇళ్లల్లోకి భారీగా వర్షం నీరు వరద నీరు చేరడంతో అక్కడున్నటువంటి ప్రజలు నివాసాలు కోల్పోయి ఇంటిలో సామాన్లు వరదల్లో కొట్టుకపోవడంతో పూర్తిగా నిరాశ్రయులైన వరద బాధితులను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా నాయకులు పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్ తాటి క ృష? మాట్లాడుతూ ఎర్రవాగు ఉగ్రరూపం దాల్చి ఎవరైతే వర్షాపు నీటిలో వరద నీటిలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నటువంటి వరద బాధితులకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని మరియు ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ జిల్లా నాయకులు మలికంటి శంకర్ యలవర్తి శ్రీనివాసరావు గుండేటి రాజు యాదవ్ పగడాల వెంకట్ రెడ్డి తుక్కాని వంశీ తుక్కాని ఉమేష్ బాదావత్ శ్రీహరి ఎండి అక్బర్ ఎండి ఆజ్గర్ భూక్యా శివ తమదాల చంద్రశేఖర్ ఇట్టబోయిన సాంబయ్య గోమాస చంద్రావు నిమ్మగడ్డ ప్రవీణ్ క్రరీ శీను హుస్సేన్ డీజే రాజేష్ రానా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### మాజీ శాసనసభ్యులు ఎడ్మ కృష్ణారెడ్డి గారి 5వ వర్ధంతి




**కల్వకుర్తి ఆగస్టు 18 పల్లే వెలుగు దినపత్రిక** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో %==% కాంప్లెక్స్లో కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ మరియు సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ శాసనసభ్యులు కిష్టారెడ్డి గారి 5 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు పాల్గొని పూలమాలతో ఘనమైన నివాళులర్పించారు అనంతరం మహబూబ్నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ సందఠరేగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సేవలను మరువలేమని ఈ సందఠరేగా గుర్తు చేసుకున్నారు మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం గుప్తా సత్యం సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మున్సిపాలి మాజీ వైస్ చైర్మన్ షాహిద్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మధు మనోహర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ భోజిరెడ్డి మాజీ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి సైదులు గౌడ్ షాహిద్ కమ్యూనిస్టు నాయకులు మల్లయ్య పరశురాములు మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మ ృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ, 3000/-అందజేత..



**తలకొండపల్లి ఆగస్టు 18 (పల్లె వెలుగు దినపత్రిక)** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో వేపూరి లక్ష్మమ్మ గారు వ ృద్ధాప్యంతో మరణించారు. ఉదయం విషయం తెలుసుకున్న చౌదర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ ఎంపిటిసి పెంటమ్మ,మాదుగుల రామస్వామి,బీఆర్ఎస్ నాయకులతో కలిసి మ ృతునికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నగారి సహకారంతో. మ ృతుని దహన సంస్కారాల నిమిత్తం రూ,3000/-కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో క ృష? , శ్రీను, మల్లయ్య, మల్లయ్య, తదితరులు ఉన్నారు...

# ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దు

**వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో త్వరితగతిన ఎరువులు సరఫరా అవ్వాలి**

**ఢిల్లీ పర్యటనలో రాష్టానికి రావాల్సిన ఎరువులను వేగవంతంగా అందచేయాలని కేంద్రాన్ని కోరిన మంత్రి నారా లోకేష్**

**రైతులు ఆందోళన చెందొద్దని, ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు**

**విజయవాడ,చీఫ్ బ్యూరో ఆగస్ట్ 18 పల్లె వెలుగు** ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నా కూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో (యూరియా 6.22 లక్షల మెట్రిక్ న్నులు, డి.ఏ.పి- 2.60 లక్షల మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.70 లక్షల మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %--% 6.30 లక్షల మెట్రిక్ టన్నులు) అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభ నిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్టంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావ ృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైతే రైతులు ఇబ్బందులు పడుతున్నారో వెంటనే గుర్తించి ఆయా ప్రాంతాలకు మార్క్ ఫెడ్ గోదాములలో నిల్వలు ఉన్నటువంటి ఎరువులను త్వరితగతిన జిల్లాలలోని సహకార సంస్థలకు పంపాలని ఆదేశించారు. ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరలకు యూరియాను, డీఏపీని అమ్ముకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ రాష్టానికి రావల్సిన పెండింగ్ ఎరువుల విషయంపై కేంద్ర మంత్రి నడ్డాను వేగంగా ఎరువులను అందచేయాలని కోరారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు , కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్ట్ కు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వేగవంతంగా జిల్లాలకు యూరియా అందేలా చర్యలు తీసకుంటామని, 3 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అందుబాటులో ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. కావాలని యూరియా కొరత స ృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ జేడీ క ృపదాస్, మార్క్ ఫెడ్ జీఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



### భారీ వర్షాల కారణంగా మంచిర్యాల జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి.
### పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు. శ్రీకాంత్. డి.




**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 18, పల్లె వెలుగు** నేడు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న పరిస్థితులలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.దూర ప్రాంతం నుండి చదువుకోడానికి వచ్చే విద్యార్థులు ఉదయం నుండి ఇప్పటివరకు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాలేని పరిస్థితి ఉంటుంది.కాబట్టి ఈ పరిస్థితులను అధికారులు కలెక్టర్ ఆలోచించి విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విధంగా చొరవ తీసుకోవాలని పే డి ఎస్ యు విద్యార్థి సంఘ%శీ% నాయకులు డిమాండ్ చేశారు..

### ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ సప్న




**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 18** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పిడిసిల్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో డాక్టర్ స్వప్న %మీావూ% ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు అనంతరం డాక్టర్ మాట్లాడుతూ సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువగా వర్షంలో తడవకూడదని ,బయటి తినుబండ రాలు తినకూడదని, వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని, కాచి చల్లార్చిన నీరుతాగాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ,ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తెలియజేసినారు . సీజన్ వ్యాధులలో ముఖ్యంగా మలేరియా ,డెంగ్యూ ,చికెన్ గున్యా, డయేరియా వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎవరికైనా జ్వరాలు వచ్చినట్టయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు .ఈ సందఠరేగా పిడిసిల్ల గ్రామంలో 48 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ,ఒక జ్వర పీడితుని గుర్తించి రక్త నమూనాను తీసి ల్యాబ్ కు పంపినారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### వర్షాలపై సీఎస్తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
### ఉత్తరాంధ్రలో తాజా పరిస్థితిని సిఎంకు వివరించిన సిఎస్ విజయానంద్

**అమరావతిచీఫ్ బ్యూరో, ఆగస్ట్ 18: పల్లెవెలుగు** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కుండపోతగా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్తో సోమవారం సచివాలయంలో సమీక్షించారు. అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేయాలని సిఎస్కు సూచించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పలుచోట్ల నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించడం, కొండప్రాంతాలు కోతలకు గురికావడంతో అధికారులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భారీ వర్షాలు కొనసాగితే విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సమాచారం అందించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని... అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని సిఎం అన్నారు. ముందస్తు సన్నద్ధతతో, అప్రమత్తతో ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా చూడాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.







**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు.**

**- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం.**

**- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి.**

**- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు.**

**- యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

ములుగు జిల్లా బ్యూరో: ఆగస్టు 18( పల్లె వెలుగు ) వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ క ృష? రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాలు నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు ఈ సందరరేగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంత ృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.

**ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్** అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్

పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామక ృషా?రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు క ృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బ ృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.

జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కైలాసగిరికి మరో ఆకర్షణ



విశాఖపట్నంలో ప్రముఖ పర్యాటక కేంద్రం కైలాసగిరికి విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) మరిన్ని హంగులు సమకూరుస్తోంది. ఇక్కడ 55 అడుగుల ఎత్తైన త్రిశూలం నిర్మాణానికి జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సోమవారం శంకుస్థాపన చేశారు. హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ 'ఈ త్రిశూలం హనుమంతవాక వైపు ఉంటుంది. చీకటి పడ్డాక వెలుగులు విరజిమ్ముతుంది. ఢమురకం కూడా ఉంటుంది. రూ.1.55 కోట్లు వెచ్చిస్తున్నాం' అని వివరించారు. ఆ తరువాత బీచ్ రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన యూహెచ్-3 హెచ్ హెలికాప్టర్ మ్యూజియాన్ని మంత్రులు డోలా, వంగలపూడి కలసి ప్రారంభించారు. దీనికి రూ.3.5 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పటికే బీచ్ రోడ్డులో కురుసుర సబ్మెరైన్, టీయూ-142, సీ హ్యారియర్ యుద్ధ విమానాల మ్యూజియాలు ఉండగా వాటి సరసన కొత్తగా యుహెచ్-3 హెచ్ చేరింది. ఎమ్మెల్యేలు విషు?కుమార్రాజు, వంశీక ృష? శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ ఉరుకులు.. గోదారమ్మ పరుగులు

**నేడు ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద**

**శ్రీశైలం నుంచి 5.5లక్షల క్యూసెక్కులు రాక**

**గోదావరికీ మరింత వరద..**



రాష్ట్రంలో క ృష్ణా గోదావరి, ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి నదులు ఉధ ృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతోంది. జూరాల నుంచి 2,13,311 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 87,158 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 3750 క్యూసెక్కులు వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతోంది. దీంతో సోమవారం జలాశయం 10 క్రస్ట్గేట్లను ఎత్తి నీటిని నాగార్జున సాగర్కు విడుదల చేస్తున్నారు. జలాశయం నీటి మట్టం సోమవారం రాత్రి 9 గంటలకు 881.60 అడుగులు, నీటి లభ్యత..196.561 టీఎంసీలుగా నమోదైంది. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి భారీగా వరద నీరు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,31,699 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో 26 క్రస్ట్గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుత నీటిమట్టం 585.80 అడుగులు ఉంది. 2,93,663 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ నుంచి 2,26,389 క్యూసెక్కుల నీరు వస్తోంది. కాగా, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు క ృషా?నదికి వరద పోటెత్తనున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. శ్రీశైలం నుంచి మంగళవారం 5.5లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల కానున్నదని ఆయన సోమవారం రాత్రి తెలిపారు. మరోవైపు గోదావరిలోనూ వరద ప్రవాహం పెరుగుతోంది.

# మంగళగిరికి కొత్త మెరుపు

రాజధాని ప్రాంతంలోని మంగళగిరి మరోసారి తళుక్కున మెరవనుంది. సుమారు 78 ఎకరాల విస్తీర?ంలో 20వేల మందికిపైగా ఉపాధి కల్పించేవిధంగా మంగళగిరిలోని ఆత్మకూరులో గోల్డ్ క్లస్టర్ ఏర్పాటు కానుంది. రూ.ఐదు కోట్లతో దీనికి రూపకల్పన చేయాలని సోమవారం సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన సీఆర్డీయే 51వ అథారిటీ సమావేశంలో కీలక నిర?యం తీసుకున్నారు. మంగళగిరిలో చేనేత తరువాత ఎక్కువమంది స్వర?కారవ ృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపు ఎనిమిదివేలమంది ఈ వ ృత్తిలో ఉన్నారని అంచనా! ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక శాసనసభ్యుడు...ఐటీ మంత్రి నారా లోకేశ్ తొలిసారిగా గోల్డ్ క్లస్టర్ ఆలోచనను తెరపైకి తెచ్చారు. కూటమిని గెలిపిస్తే మంగళగిరిలో అతి భారీస్థాయిలో దీనిని ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. మంగళగిరిని చేనేతకు, బంగారు వ్యాపారానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అతిపెద్ద కేంద్రంగా మలచాలన్న పట్టుదలను ఆయన ప్రదర్శించారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ ప్రధాన సంచికలో 'మంగళగిరిలో మినీ దుబాయ్' పేరిట ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. అప్పట్లో ఈ కథనం రాష్ట్రంలో ఓ హాట్ టాపిక్గా మారింది. నేడది కార్యరూపాన్ని దాల్చబోతుంది. మంగళగిరిలోని తెనాలిరోడ్డు వెంబడి అక్షయపాత్ర భవనసముదాయానికి దక్షిణంగా ఆత్మకూరు ప్రాంత పరిధిలో సర్వేనంబర్లు 133, 134, 135, 136లలో ఉన్న ప్రభుత్వ ఖాళీ, అసైన్డ్ భూముల్లో గోల్డ్ క్లస్టర్లో భాగంగా జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు రానుంది.

**స్వర్ణదారులకు స్వర్గమే..** దేశంలో నవీముంబైతోపాటు కోల్కతా, సూరత్, కోయంబత్తూరు వంటి నగరాల్లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కులు ఉన్నాయి. వీటిలో ముంబైలోని పార్కు వ్యాపారరీత్యా అతిపెద్ద వాణిజ్యకేంద్రం.దానికి దీటుగా మంగళగిరిలోనూ ఈ పార్కు ఏర్పాటుచేసేలా ప్రతిపక్షంలో ఉండగానే..నారా లోకేశ్ స్పష్టమైన ప్రణాళికను రూపొందించారు.మంగళగిరి ప్రాంత స్వర?కారులకు చేతినిండా పని ఉండేలా చేయడంతోపాటు ఆర్థికంగా వారంతా మంచి ఉఛస్థితికి చేరుకునేందుకు చర్యలు చేపట్టాలని తలిచారు. అధికారం చేతికొచ్చిన తొలిరోజునుంచే కార్యచరణను లోకేశ్ ఆరంభించారు.ఈ పార్కుకోసం స్వర?కారులను సిద్ధంచేసే పనిని లోకేశ్ తన భుజాలకు ఎత్తుకున్నారు.అయిదంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకుని సొంత ఖర్చులతో ఎల్ఎన్ గోల్డ్స్మిత్ ఫౌండేషన్ను ప్రారంభించారు.ఆ సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి పరిధిలోని స్వర?కారులందరికీ ఆధునిక డిజైన్ల తయారీపై శిక్షణ ఇప్పించనున్నారు.ఈ ఫౌండేషన్లో 77మంది సభ్యులు ఉండగా, 670 మంది స్వర?కారులకు ఇక్కడ ఆధునిక మోడళ్లలో ఆభరణాల తయారీకి శిక్షణ అందించనున్నారు.ఇక..జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కులో రత్నాలు, బంగారంతో కూడిన ఆభరణాలను అత్యంత నైపుణ్యంతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తయారుచేస్తారు.

# క్రెచ్ కేంద్రం లో పిల్లల సంరక్షణ సేవలు ప్రారంభం





**- పల్నా పథకం ద్వారా జిల్లాలో 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు.**

**- రాష్ట్రంలో మొదటిసారిగా ములుగు జిల్లా లోని జగ్గన్నపేట గ్రామం లో క్రెచ్ కేంద్రం ఏర్పాటు.**

**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో: ఆగస్టు 18(పల్లె వెలుగు ) క్రెచ్ కేంద్రాలు పిల్లల సంరక్షణ సేవలను అందించేందుకు, పగటిపూట తమ పిల్లలను చూసుకోలేని తల్లిదండ్రులు ఇట్టి కేంద్రాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగుమండలం జగన్నపేటగ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి అంగన్వాడి మరియు డే కేర్ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అంచనా 15 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సరైన క్రెచ్ కేంద్రాలు లేకపోవడం తో తరచుగా, మహిళలు బయటకు వెళ్లి పని చేయడానికి ఇబ్బందిగా మారిపోయిందని, తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ మరియు రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులుఎదుర్కొంటున్న ఈఇబ్బందులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రష్ కేంద్రాలుఉపయోగ పడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రెచ్ సౌకర్యాలనుఅందించబడుతాయని పోషకాహార%శీ%, పిల్లల ఆరోగ్యం, పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ కేంద్రాలు అందిస్తాయని తెలిపారు. ములుగు జిల్లా లో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం వెంకటాపురం (04) ఐ సి డి ఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకం ద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తల్లి తండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జాయింట్ డైరెక్టర్, మహిళా, శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి టి. రవి, తెలంగాణ స్టేట్ లీడర్ మొబైల్ క్రెచ్ మాణికప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ మొబైల్ క్రెచ్, రాంప్రసాద్, సీడీపీఓ ములుగు కె.శిరీష, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు ఐ సి డి ఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణ?న్ను కలిసిన ప్రధాని మోదీ

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాక ృష?న్, సోమవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీ తర్వాత, ఎన్డీఏ అభ్యర్థిగా ఎంపికైన రాధాక ృష?న్కు ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "సీపీ రాధాక ృష?న్ గారిని కలిశాను. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపాను. ప్రజాసేవలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుంది. ఆయన ఇదే అంకితభావంతో దేశానికి సేవ చేస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నానని రాధాక ృష?న్ కూడా తన పోస్టులో తెలిపారు. మద్దతు ప్రకటిస్తున్న మిత్రపక్షాలు0ంతంత

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com